



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 126 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 18 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 126 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 18 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## పనిచేసే సామర్థ్యం ఉన్నా దేశంలో 40% పట్టభద్రులకు ఉద్యోగాలు లేవు



- దేశంలో నిరుద్యోగ సమస్యపై కీలక నివేదిక రిలీజ్
- పట్టభద్రులు చదువు పూర్తైన వెంటనే ఉద్యోగం పొందలేకపోతున్నారని వెల్లడి
- “గత కొన్ని దశాబ్దాలుగా దేశంలో యువ జనాభా సంఖ్య గణనీయంగా పెరిగింది.

మిగతా2లో

## జగన్‌కు ధైర్యం ఉంటే సీఈసీపై పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలి



- విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- అభిశంసనకు మద్దతు ఇస్తున్నట్లు వైఎస్సార్సీపీ ఎంపీలు సంతకాలు పెట్టాలని డిమాండ్
- రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ బీద ఏడుపులు ఏడ్చారు

పెన్ పవర్ డెస్క్:జగన్‌కు ధైర్యం ఉంటే కేంద్ర ఎన్నికల ప్రధాన అధికా రిపై పార్లమెంటులో పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలానే మద్దతు ఇస్తున్నట్లు వైఎస్సార్సీపీ ఎంపీలు సం తకాలు పెట్టాలని అన్నారు. విజయనగరం జిల్లా పర్య టించిన షర్మిల జామి గ్రామంలో నిర్వహించిన రచ్చ బండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు, నా అక్కచెల్లెమ్మల ఓట్లు ఎక్కడ పోయాయో అని బీద ఏడుపులు ఏడ్చారు కదా అని అన్నారు. అవసరమైనచోట దొంగ ఓట్లు, అవసరం లేనిచోట ఓట్లు తొలగిస్తున్నారని మండిపడ్డారు. - మిగతా2లో



## ఇంధన కొరతపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

- పశ్చిమాసియా సంక్షోభం ముగింపునకు చర్చలు, దౌత్యమే మార్గం: భారత్
- ఈయూ మంత్రుల సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రస్తావించారని చెప్పిన అధికార ప్రతినిధి
- దేశంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయి
- ఎక్కడా కొరత లేదని కేంద్ర స్పష్టం

మిగతా2లో

# ఏసీబీ ట్రాప్‌లో సర్వేయర్

## తాడేపల్లిగూడెంలో అవినీతి బహిర్గతం

- రూ.50 వేల లంచం డిమాండ్ చేసిన సర్వేయర్
- ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రామకృష్ణ
- ఇంటి, కార్యాలయాల్లో విస్తృత సోదాలు
- సర్వే సిబ్బంది, కుటుంబ సభ్యుల విచారణ
- ఇంచార్జి డివిజనల్ సర్వేయర్‌గా అదనపు బాధ్యతలు
- గతం నుంచే అవినీతి ఆరోపణల మబ్బులు
- ఏసీబీ దాడులతో మున్సిపల్ కార్యాలయంలో కలకలం
- అధికారుల సమక్షంలో ఆపరేషన్ విజయవంతం
- “నోటు కొట్టు - పత్రం పట్టు” వ్యవస్థపై విమర్శలు









పెన్ పవర్, తాడేపల్లిగూడెం, మార్చి 17:తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో అవినీతి మరోసారి బట్టబయలైంది. సర్వే రిపోర్ట్ కోసం రూ.50 వేల లంచం డిమాండ్ చేసిన సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం స్థానికంగా సంచలనం సృష్టించింది.

మిగతా2లో



## పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి

- కాబుల్ దాడిని ఖండించిన భారత్
- మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా చెప్పుకునేందుకు పాకిస్థాన్ యత్నిస్తోందని భారత విదేశాంగ శాఖ విమర్శ
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని డిమాండ్

మిగతా2లో

## రైల్వే శాఖపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్

- పరీక్షను కన్నడలో నిర్వహించాలని వేలాది మంది ఉద్యోగులు, పలు సంస్థలు శాంతియుతంగా విజ్ఞప్తి చేసినప్పటికీ రైల్వే శాఖ పట్టించుకోలేదు
- ఈ ఆకస్మిక నిర్ణయంతో కన్నడ ఉద్యోగులు తీవ్ర గందరగోళానికి, అనిశ్చితికి గురయ్యారు

మిగతా2లో



## ‘ఆ నిబంధన సరికాదు’

- ప్రసూతి సెలవులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
- దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే ఎక్కువగా ఉంటే ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని సుప్రీం వ్యాఖ్య
- పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రానికి సుప్రీం కోర్టు సూచన

2



## వైసీపీకి ‘గుండె ధైర్యం’ అనేది ఒక ట్రేడ్ మార్క్



- జగన్ చేయగలిగింది బాబు ఎందుకు చేయలేకపోతున్నాడనే చర్చ జరుగుతోంది: జగన్
- విలువలు, విశ్వసనీయతే పార్టీకి పునాదులు
- అమరావతి పనుల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోంది
- రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం రావడం లేదు

పెన్ పవర్ డెస్క్:తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు ఒంగోలు నియోజకవర్గ కేడర్‌తో భేటీ అయిన వైసీపీ అధినేత జగన్... కూటమి ప్రభుత్వంపై తన విమర్శనాస్త్రాలకు మరింత పదును పెట్టారు. వైసీపీకి ‘గుండె ధైర్యం’ అనేది ఒక ట్రేడ్ మార్క్ అని... విలువలు, విశ్వసనీయతే పార్టీకి పునాదులని ఆయన అన్నారు. తమ ఐదేళ్ల పాలనకు, ప్రస్తుత చంద్రబాబు పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు ఇప్పటికే గమనిస్తున్నారని జగన్ పేర్కొన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వంటి కష్టాలు ఎదురైనా, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలను క్యాలెండర్ ప్రకారం అమలు చేశామని గుర్తు చేశారు. సుమారు రూ. 2.7 లక్షల కోట్లను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి -

మిగతా2లో



## 291 మంది అభ్యర్థులతో టీఎంసీ జాబితా

- భవానీపుర్ బరిలో మమత- సువేందుతో మళ్లీ ఢీ
- ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటే, వంటగ్యాస్ సంక్షోభాన్ని సృష్టించొద్దు
- జనంలోకి వెళ్లేందుకు బీజేపీ భయపడుతోంది
- అభ్యర్థుల జాబితా విడుదల వేళ సీఎం మమత వ్యాఖ్యలు

మిగతా2లో

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే సింగిల్ అజెండా

- పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి
- మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ భవనంలో ఏపీఈడీబీ నూతన కార్యాలయం ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- దేశానికి వచ్చిన వంద రూపాయల పెట్టుబడుల్లో 25 రూపాయలు ఏపీకి వచ్చాయని వెల్లడి
- గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసింది
- దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి




పెన్ పవర్ డెస్క్:దేశానికి వచ్చిన వంద రూపాయల పెట్టుబడుల్లో 25 రూపాయలు ఏపీకే వచ్చాయని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఒప్పందాలతో పాటు పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని సూచిం చారు. ఈ నెల 23వ తేదీన రెండో స్టీల్ సిటీకి శంకుస్థాపన చేస్తున్నా మని తెలిపారు. ఇంతటితో తృప్తి పడకుండా ఎందుకు 5 స్టీల్ సిటీలు నిర్మించకూడదనే లక్ష్యంతో పని చేయాలని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే సింగిల్ అజెండాగా - మిగతా2లో

# ఏసీబీ ట్రాప్‌లో సర్వేయర్










- మొదటి పేజి తరువాయి

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో అవినీతి వ్యవహారం వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది. మున్సిపల్ సర్వేయర్‌గా పనిచేస్తున్న రౌతు రామకృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కడం ఈ వ్యవహారానికి కేంద్రబిందువైంది.

ఒక స్థలానికి సంబంధించిన సర్వే రిపోర్ట్ ఇవ్వడానికి ఆ స్థల యజమాని వద్ద రూ.50 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కడకట్లకు చెందిన సిరంగి ఎడ్వర్డ్ కెనడీ ఈ విషయంపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు ప్రణాళికాబద్ధంగా ట్రాప్ నిర్వహించారు. ఫిర్యాదుదారుడు నగదు అందజేస్తుండగా రామకృష్ణను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో అవినీతి వ్యవహారం బహిర్గతమైంది.

ఈ ఘటన అనంతరం ఏసీబీ అధికారులు సర్వేయర్ రామకృష్ణ నివాసంతో పాటు మున్సిపల్ కార్యాలయంలో విస్తృతంగా సోదాలు చేపట్టారు. అతని ఛాంబర్‌లో ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బంది, కార్యాలయానికి సంబంధించిన ఇతర సిబ్బంది, కుటుంబ సభ్యులను కూడా అధికారులు విచారిస్తున్నారు. రామకృష్ణ మున్సిపల్ సర్వేయర్‌గా పనిచేయడంతో పాటు ఇంచార్జి డివిజనల్ సర్వేయర్ బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నట్లు తెలిసింది. స్థానికంగా రామకృష్ణపై గతం నుంచే అవినీతి ఆరోపణలు ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. ఈ ట్రాప్‌తో అవి మరింత స్పష్టమయ్యాయని భావిస్తున్నారు. ఏసీబీ దాడులతో తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో ఒక్కసారిగా ఉలిక్కిపాటు నెలకొంది.

ఈ దాడులను ఏసీబీ డీఎస్పీ జీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్లు ఎం. బాలకృష్ణ, కే. శ్రీనివాస్ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో పై అధికారుల నుంచి కింది సిబ్బంది వరకు లంచాల వ్యవహారం కొనసాగుతోందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ఈ ఘటన నేపథ్యంలో "నోటు కొట్టు -- పత్రం పట్టు" అన్న వ్యవస్థ మున్సిపల్ కార్యాలయాల్లో స్థిరపడిపోయిందనే విమర్శలు మరింత బలపడుతున్నాయి. ప్రజలకు సేవలు అందించాల్సిన కార్యాలయాల్లో అవినీతి వేళ్ళూనుకుపోయిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఎడిటర్ వ్యూ

### పనిచేసే సామర్థ్యం ఉన్నా దేశంలో 40% పట్టభద్రులకు ఉద్యోగాలు లేవు

దేశంలో నిరుద్యోగంపై కీలక నివేదిక వెలువడింది. భారత్‌లో 20-29 ఏళ్ల మధ్య వయసున్న 63 మిలియన్ల మంది పట్టభద్రుల్లో 11 మిలియన్ల మంది నిరుద్యోగులుగా ఉన్నట్లు తేలింది. ఈ పట్టభద్రుల్లో ఏడు శాతం మందే గ్రాడ్యుయేషన్ పూర్తైన ఏడాదిలోపు స్థిరమైన జీతంతో కూడిన ఉద్యోగాలు పొందుతున్నట్లు వెల్లడైంది. ఈ మేరకు అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' పేరిట తాజాగా నివేదిక విడుదల చేసింది.

**'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' నివేదిక ప్రకారం**

పట్టభద్రుల్లో నిరుద్యోగం అధికంగానే ఉంది. 15-25 ఏళ్ల మధ్య వయసు వారిలో దాదాపు 40 శాతం, 25- 29 ఏళ్ల మధ్య వయసు వారిలో 20 శాతంగా నిరుద్యోగం ఉంది. తమ గ్రాడ్యుయేషన్ పూర్తైన ఏడాదిలోపు అతి కొద్ది మంది మాత్రమే స్థిరమైన జీతంతో కూడిన ఉద్యోగాలు పొందుతున్నారు. ఇటీవలి సంవత్సరాలలో పట్టభద్రుల జనాభా పెరగడం వల్ల నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమైంది.

**'పట్టభద్రుల సంఖ్య పెరిగింది'**

"గత కొన్ని దశాబ్దాలుగా దేశంలో యువ జనాభా సంఖ్య గణనీయంగా పెరిగింది. అలాగే ఉన్నత విద్యనభ్యసించేవారి సంఖ్య కూడా పెరిగింది. దీంతో యువ పట్టభద్రుల సంఖ్యలో కూడా పెరుగుదల కనిపించింది. 2023 నాటికి 20- 29 ఏళ్ల మధ్య వయసు ఉన్న 63 మిలియన్ల పట్టభద్రుల్లో 11 మిలియన్ల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్యా అంతరాలను పూడ్చడంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. ఉన్నత విద్యలో మొత్తం నమోదు నిష్పత్తులు దేశ అభివృద్ధి స్థాయికి అనుగుణంగా ఉన్నాయి. లింగ, కుల ప్రాతిపదికన విద్యను పొందడంలో ఉన్న సామాజిక, ఆర్థిక అడ్డంకులు తగ్గాయి. దాని ఫలితంగా భారత్‌లో కార్మిక మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న శ్రామిక శక్తి మరింత సమర్థవంతంగా ఉంది" అని స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదికలో పేర్కొంది.

## పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి

అఫ్గానిస్థాన్‌లోని ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. సైనిక స్థావరంగా ఏమాత్రం సమర్థించుకోలేని ఆస్పత్రిపై దాడి చేసి, పెద్ద సంఖ్యలో పౌరుల ప్రాణాలను బలిగొనడం అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య అని మండిపడింది. ఈ మారణహోమాన్ని సైనిక ఆపరేషన్‌గా చెప్పుకునేందుకు పాకిస్థాన్ యత్నిస్తోందని భారత విదేశాంగ శాఖ విమర్శించింది. ఈ హేయమైన చర్య ప్రాంతీయ శాంతిభద్రతలకు ప్రత్యక్ష ముప్పని పేర్కొంది.

అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సరిహద్దు వెలుపల హింసకు పాల్పడటం పాక్ బరితెగింపు ధోరణికి అద్దంపట్టిందని ధ్వజమెత్తింది. ఆస్పత్రిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతం, ఏ చట్టం, ఏ నైతికత సమర్థించలేదని స్పష్టం చేసింది. పాక్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలని, అఫ్గాన్ పౌరులపై ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత్ పిలుపునిచ్చింది. ఈ విషాద సమయంలో అఫ్గాన్లకు అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు శాంతి, ఆత్మపరిశీలన, కరుణతో గడిపే పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడి జరగడం దారుణం. ఒక ఆసుపత్రిని అందులోని రోగులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతమూ, ఏ చట్టమూ, ఏ నైతికతా సమర్థించలేవు. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని జవాబుదారీగా చేయాలి. అఫ్గానిస్థాన్‌లో పౌరులపై పాకిస్థాన్ చేస్తున్న విచక్షణారహిత దాడులను వెంటనే ఆపేలా అంతర్జాతీయ సమాజం కృషి చేయాలి. మృతుల కుటుంబాలకు భారత్? తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తుంది. ఈ విషాద సమయంలో అఫ్గానిస్థాన్ ప్రజలకు భారత్? సంఘీభావంగా నిలుస్తుంది. అఫ్గానిస్థాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు మా పూర్తి మద్దతును ఇస్తున్నాం."

**ఐక్యరాజ్య సమితి వేదికపై పాక్‌కు భారత్ కౌంటర్?**

పవిత్ర రంజాన్ మాసంలో అఫ్గానిస్థాన్‌లోని ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడులను ఐక్యరాజ్య సమితి వేదికపై భారత్? తీవ్రంగా ఖండించింది. అలాగే అఫ్గాన్ జాతీయులను తరలించడంపైనా భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని పాక్ తీరును ఎండగట్టారు. ఐక్యరాజ్యసమితి నిర్వహించిన ఇస్లామోఫోబియాను ఎదుర్కొనే అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యలు చేశారు.

### 'ఆ నిబంధన సరికాదు'

చిన్నారులను దత్తత తీసుకునే మహిళలకు సంబంధించి ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే తక్కువ ఉంటేనే ప్రసూతి సెలవులకు అర్హత అనే నిబంధన సరికాదని, దీనికి అనుమతించే సోషల్ సెక్యూరిటీ కోడ్ 2020లోని సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. చిన్నారి వయసుతో సంబంధం లేకుండా దత్తత తీసుకున్న సమయం నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులు తీసుకునేందుకు అర్హత ఉంటుందని తెలిపింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్న బిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదని, ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. నండూరి హంసనందిని అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్?పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ మేరకు తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలోనే సామాజిక భద్రత చర్యగా పితృత్వ సెలవులను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు సూచించింది.

అయితే, 1961 నాటి మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు (మూడు నెలలు) వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఇంకా ఈ చట్టం ప్రకారం అర్హులైన మహిళలకు 26 వారాలు వేతనంతో కూడిన సెలవుకు హక్కు కల్పిస్తుంది. ఇది ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలోని అన్ని కార్యాలయాలకు వర్తిస్తుంది. పితృత్వ సెలవుపై ప్రైవేట్ రంగానికి సంబంధించి ఎలాంటి చట్టం లేకపోయినా, ప్రభుత్వ ఉద్యోగులకు 15 రోజుల వేతనంతో కూడిన పితృత్వ సెలవుకు అర్హత ఉంది. ఒకవేళ ప్రైవేట్ రంగ ఉద్యోగులు ఈ ప్రయోజనాన్ని పొందడానికి సరైన నిబంధనలు లేవు.

### రైల్వే శాఖపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్

రైల్వే ఉద్యోగుల ప్రమోషన్ పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేయడంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రైల్వే శాఖపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పరీక్షలను కన్నడ భాషలో రాసేందుకు అవకాశం కల్పించకపోవడంతో కన్నడ సంఘాలు నిరసన చేపట్టాయి. దీంతో రైల్వే శాఖ హఠాత్తుగా పరీక్షలను రద్దు చేసింది. ఈ చర్యను సిద్ధరామయ్య తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, నైరుతి రైల్వే పరిధిలో 194 గూడ్స్ ట్రైన్ మేనేజర్ పోస్టులు, హుబ్బళ్లి డివిజన్‌లో 101 ఎల్‌డీసీఈ పోస్టుల ప్రమోషన్ల కోసం జరగాల్సిన పరీక్షలను చివరి నిమిషంలో రద్దు చేశారని తెలిపారు. ఈ ఆకస్మిక నిర్ణయంతో కన్నడ ఉద్యోగులు తీవ్ర గందరగోళానికి, అనిశ్చితికి గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షను కన్నడలో నిర్వహించాలని వేలాది మంది ఉద్యోగులు, పలు సంస్థలు శాంతియుతంగా విజ్ఞప్తి చేసినప్పటికీ రైల్వే శాఖ పట్టించుకోలేదని సిద్ధరామయ్య ఆరోపించారు. నిరసనలు ఉధృతమయ్యాక హడావుడిగా పరీక్షను రద్దు చేయడం ఖండనీయమని పేర్కొన్నారు. "మొదట్లోనే ఈ సమస్యను గుర్తించి, కన్నడలో పరీక్షకు అనుమతి ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. రైల్వే శాఖ కన్నడ వ్యతిరేక వైఖరి అవలంబిస్తోంది," అని ఆయన విమర్శించారు. కర్ణాటకకు చెందిన వి. సోమన్న రైల్వే శాఖ సహాయ మంత్రిగా ఉన్నప్పటికీ ఇలాంటి పరిస్థితి రావడం అత్యంత దురదృష్టకరమని సిద్ధరామయ్య అన్నారు.

## పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తరణే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

తాజాగా విశాఖలో అదనపు స్టాక్ చేరడంతో సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని సీఎం భరోసా ఇచ్చారు. ఈకేవైసీ, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయాన్ని ప్రస్తుతం ఉన్న దానికంటే తగ్గించి, కేవలం 1.5 రోజుల్లో వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు గ్యాస్ కొరత రాకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్‌ల లభ్యతను కూడా పరిశీలించాలని సూచించారు.

**పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తరణే లక్ష్యం**

ఎల్పీజీ సరఫరాను పర్యవేక్షిస్తూనే, దీనికి శాశ్వత ప్రత్యామ్నాయంపై ముఖ్యమంత్రి దృష్టి సారించారు. రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్వర్క్‌ను మరింతగా విస్తరించడం ద్వారా ప్రజలపై భారం తగ్గించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజల ఇళ్లకు చేర్చడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్ జీ), పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్ జీ) వినియోగాన్ని గరిష్ఠంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. గతంలో ఎల్ఎన్జీని ఏపీకి కేటాయించుకుని, రెండు సీజన్లలో పైప్ లైన్ ద్వారా కొండపల్లి వరకు తీసుకురాగలిగామని సీఎం గుర్తు చేశారు. తక్కువ వ్యయంతో కూడిన ఇంధనాన్ని వినియోగదారులకు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మెఘా గ్యాస్ వంటి సంస్థలు 198 సీఎన్జీ స్టేషన్ల ద్వారా గ్యాస్ సరఫరా చేస్తున్నాయని, 1.68 లక్షల గృహాలకు కనెక్షన్లు ఇచ్చే మౌలిక సదుపాయాలు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, అమరావతితో పాటు ఇతర పట్టణ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ నెట్వర్క్‌ను భారీగా విస్తరించేందుకు వెంటనే కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సహకరించేలా పెట్రోలియం కంపెనీలతో మాట్లాడి, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సూచించారు.

**'ఏపీ వన్' యాప్‌తో సత్వర సేవలు**

ఈ సమీక్షలో కేవలం ఇంధన అంశాలకే పరిమితం కాకుండా, పలు పాలనాపరమైన అంశాలపైనా సీఎం ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని, వారికి సంక్షిప్త సందేశాలు పంపాలని సూచించారు. విద్యుత్ బిల్లుల చెల్లింపుల కోసం రూపొందిస్తున్న 'ఏపీ వన్ యాప్'ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ శాఖలు 'డేటా లేక్', 'అవేర్' వేదికలను ఏ మేరకు వినియోగించుకుంటున్నాయో గుర్తించి, వేసవిలో తాగునీరు, వడగాల్పులు, పశుగ్రాసం వంటి అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని, స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులు, గెయిల్, ఓఎన్జీసీ, వివిధ పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 291 మంది అభ్యర్థులతో టీఎంసీ జాబితా

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం 291 మంది అభ్యర్థుల పేర్లతో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసీ) పార్టీ జాబితాను విడుదల చేసింది. మంగళవారం మీడియా సమావేశం వేదికగా ఈ జాబితాను టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ విడుదల చేశారు. మిగతా మూడు సీట్లను తమ మిత్రపక్షం భారతీయ గోర్ఖా ప్రజాతాంత్రిక్ మోర్చా (బీజీపీఎం)కు ఇచ్చామని ఆమె తెలిపారు. డార్జిలింగ్, కుర్సేఓంగ్, కాలిమ్ పోంగ్ స్థానాల్లో బీజీపీఎం పోటీ చేస్తుందని వెల్లడించారు. టీఎంసీ జాబితా ప్రకారం, భవానీపుర్ అసెంబ్లీ స్థానం నుంచి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. అక్కడి నుంచి బీజేపీ అభ్యర్థిగా, రాష్ట్ర విపక్ష నేత సువేందు అధికారి బరిలోకి దిగారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్ స్థానంలో దీదీని సువేందు ఓడించారు. దీంతో ఈసారి నందిగ్రామ్‌తో పాటు భవానీపుర్ సీటును ఆయనకే బీజేపీ పెద్దలు కేటాయించారు.

**"ఈసీ పావులు కదిపినా బీజేపీకి ఛాన్స్ లేకుండా పోయింది"**

బీజేపీ పాలనా వైఫల్యం వల్లే భారతదేశంలో ఎల్‌పీజీ వంటగ్యాస్ సంక్షోభం ఏర్పడిందని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోటీచేయాలని అనుకుంటే, వంటగ్యాస్ సంక్షోభాన్ని సృష్టించొద్దని బీజేపీకి ఆమె సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో జనంలోకి వెళ్లేందుకు బీజేపీ భయపడుతోందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బంగాల్‌లో చాలా తెలివిగా పావులు కదిపిందని, అయినా బీజేపీకి ఛాన్స్ లేకుండా పోయిందని మమత ఎద్దేవా చేశారు. గత ఎన్నికల కంటే ఈసారి బీజేపీ అసెంబ్లీ సీట్లు తగ్గిపోతాయన్నారు. ఇది బంగాల్ అస్తిత్వానికి సంబంధించిన ఎన్నిక అని, ఇందులో దిల్లీ లడ్డూ గెలవదని, బంగాలే గెలుస్తుందని దీదీ విశ్వాసం వెలిబుచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తనకు ఉండే అధికారాలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరిస్తోందని ఆమె తెలిపారు.

**"ఏదైనా జరిగితే, నిందలు నాపై మోపొద్దు"**

"నా సర్వ అధికారాలను కేంద్ర ప్రభుత్వం లాక్కుంది. ఒకవేళ రాష్ట్రంలో ప్రకృతి విపత్తులు వస్తే, ఎవరు బాధ్యత తీసుకోవాలి? ఒకవేళ శాంతిభద్రతల సమస్య తలెత్తితే, ఎవరు బాధ్యత తీసుకోవాలి? నా ప్రభుత్వంలోని అధికారులంతా బంగాలీలే, చివరకు వాళ్లను కూడా తొలగించారు. ఇక వినీత్ కుమార్, మురళీధర్ లాంటి బంగాలీయేతర అధికారులను సైతం లాక్కున్నారు. కేంద్ర భద్రతా బలగాలను రాష్ట్రంలో మోహరించారు. వాళ్ల బాధ్యతను ఎవరు తీసుకుంటారు? బయటి వాళ్లు బంగాల్‌లో ఉన్నారు. వాళ్ల దగ్గర డబ్బులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఒకవేళ ఏదైన జరిగితే, నిందలు నాపై మోపొద్దు" అని సీఎం మమత వ్యాఖ్యానించారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనే సింగిల్ అజెండా

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ఏకైక లక్ష్యం కావాలని అన్నారు. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటు చేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్న మంత్రి ఇప్పుడు మరింత స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. రిలయన్స్ సీబీజీ ప్రాజెక్ట్ వల్ల పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే సుమారు 22 క్లస్టర్లను గుర్తించామని వర్టికల్ ఇంటిగ్రేషన్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్?పై దృషి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసింది. దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. ఒప్పందాలతో పాటు పెట్టుబడులు కార్యరూపం దాల్చేలా కృషి చేయాలి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయి. ఇప్పుడు మరింత స్పీడ్ పెంచాల్సిన అవసరం ఉంది. రిలయన్స్ సీబీజీ ప్రాజెక్ట్ వల్ల పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయి. ఇప్పటికే సుమారు 22 క్లస్టర్లను గుర్తించాము. వర్టికల్ ఇంటిగ్రేషన్, హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌పై దృషి సారించాలి. ఈ నెల 23న రెండో స్టీల్ సిటీకి శంకుస్థాపన చేస్తాము. – నారా లోకేశ్, మంత్రి

## 'ఇంధన కొరతపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు'

పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం ముగింపునకు చర్చలు, దౌత్య మార్గాల అవశ్యకతను భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రస్తావించారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ చెప్పారు. యూరోపియన్ యూనియన్? నేతల ఆహ్వానం మేరకు బ్రస్సెల్‌లో పర్యటించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. "మా విదేశాంగ మంత్రి జై శంకర్ బ్రస్సెల్స్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలోనే ఈయూ విదేశాంగ వ్యవహారాల కౌన్సిల్ సమావేశంలో పాల్గొనాల్సిందిగా ఈయూ ఉన్నత ప్రతినిధి, ఉపాధ్యక్షురాలు కాజా కల్లాస్ ఆయనను ఆహ్వానించారు. ఈ సమావేశంలో భారత్–ఈయూ సంబంధాలపై చర్చించడంతో పాటు ప్రపంచ సవాళ్లపై ముఖ్యంగా పశ్చిమాసియాలోని పరిస్థితిపై, ఇంధన భద్రతపై దాని ప్రభావాలతో సహా చర్చించారు. ఇందులో జైశంకర్?తో పాటు యూరోపియన్ యూనియన్‌లోని ఇతర మంత్రులు, ఈయూలోని వివిధ దేశాల విదేశాంగ మంత్రులు హాజరయ్యారు. ఈ క్రమంలోనే సంక్షోభాన్ని త్వరగా ముగింపు పలకడానికి చర్చలు, దౌత్య మార్గాలను అనుసరించాల్సిన అవసరాన్ని మంత్రులు చర్చించారు." అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు. అటు భారత విదేశాంగ మంత్రి జైశంకర్ రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రస్సెల్స్‌లో పర్యటించారు. బ్రస్సెల్స్‌లో పర్యటనను విజయవంతంగా ముగించానంటూ ఎక్స్? వేదికగా పోస్ట్ చేశారు. "యూరోపియన్ యూనియన్ విదేశీ వ్యవహారాల మండలి సమావేశం, ఈయూ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఈయూ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌లతో భేటీ, ఈయూ ఉపాధ్యక్షురాలు కాజా కల్లాస్‌తో చర్చలు జరిగాయి. ఈయూ ప్రతినిధులను కూడా కలుసుకుని పలువురితో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు జరిపాము." అని పోస్ట్ చేశారు.

## వైసీపీకి 'గుండె ధైర్యం' అనేది ఒక ట్రేడ్ మార్క్

-మొదటిపేజీ తరువాయి

చేరవేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే అప్పులు రూ. 3.30 లక్షల కోట్లు దాటాయని విమర్శించారు. జగన్ చేయగలిగింది బాబు ఎందుకు చేయలేకపోతున్నాడు? అనే చర్చ ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానం సాగుతోందని, అమరావతి పనుల్లో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం రావడం లేదని, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అవినీతి కోసమే వారు అధికారంలో ఉన్నారని, ఎన్నికల హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. ఈ భేటీలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## జగన్‌కు ధైర్యం ఉంటే సీఈసీపై పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పనిచేస్తోందని షర్మిల అన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానికి మద్దతు ప్రకటించాలని షర్మిల అన్నారు. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని ప్రధాని మోదీ తన చేతుల్లో పెట్టుకున్నారని ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తోందని షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ బీద ఏడుపులు ఏడ్చారు. జగన్ కు ధైర్యం ఉంటే కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారిపై పార్లమెంటులో పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలి. అలానే మద్దతు ఇస్తున్నట్లు వైఎస్సార్సీపీ ఎంపీలు సంతకాలు పెట్టాలి. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి. ఎన్నికల సంఘాన్ని ప్రధాని మోదీ తన చేతుల్లో పెట్టుకున్నారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తోంది.– వైఎస్ షర్మిల, ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీకాకుళం జిల్లాలో షర్మిల పర్యటన: అదే విధంగా నిన్న శ్రీకాకుళం జిల్లాలో షర్మిల పర్యటించారు. ఆముదాలవలస నియోజకవర్గంలోని కొర్లకోట గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ బానిసగా మారారని అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి జెడీ శీలం, కిల్లి కృపారాణి, శ్రీకాకుళం జిల్లా సీపీసీ అధ్యక్షులు సనపల అన్నాజీరావుతోపాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనలు కాలరాస్తున్న మట్టి మాఫియా అక్రమార్కులకు కాసుల పంట

**సీతానగరం, పెన్ పవర్, మార్చి 17:**అధికార పార్టీ మద్దతు అధికార యంత్రాంగం చేతులు తడిపేశాంమన్నలి ఎవడు ఆపేది అంటూ మట్టి మాఫియా రెచ్చిపోతుంది. రైతుల పేరిటఇటుక బట్టీలకు మట్టి మాఫియా సీతానగరం మండల వైపునకు తరలిస్తున్న మాఫియా వ్యాపారులకు మట్టి మాఫియా అండతో చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలించి రోడ్లు, వెంచర్లకు వాడుతున్నారు. అంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. రైతుల పేరుతో ఒండ్రు మట్టి పేరు చెప్పి పెద్దఎత్తున చెరువు మట్టిని తరలిస్తున్నారు వేసవిలో మండల వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో నీరు ఇంకిపోయింది. దీంతో పలు రంగాల్లో ఉన్న వ్యాపారులు చెరువుల్లో మట్టి తరలించే పనిలో మునిగారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు మట్టిని నిర్దేశించిన లోతుకు మించకుండా అనుమతి తీసుకొని పంట పొలాలకు మాత్రమే తరలించాలి రెవెన్యూ అధికారులు అండదండలతో పుష్కలంగా ఉన్నట్లు ప్రచారం. పాలకులు పర్యవేక్షణ లోపించడంతో అధికారులు అడిగే వారు ఎవరు అన్నట్లుగా



చెరువుల్లో మట్టితోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల పేరిట పంట పొలాలకు మట్టి అవసరమని దళారులు రైతు పేరున అనుమతులు తీసుకుంటూ కమర్షియల్ అవసరాలకు మార్కెట్లోకి తెచ్చి ఇటుక బట్టీలకు విక్రయిస్తున్నారు. మైనింగ్ అధికారులు రెవెన్యూ అధికారులు మట్టి మాఫియా ఆగడాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# దేవీపట్నం మండలం లో బెల్ట్ షాపుల హవా.....

## సారా బట్టీలపై కాదు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి....???





**దేవిపట్నం / గోకవరం మార్చి 17:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజవర్గంలో అనధికార బెల్ట్ షాపుల హవా నడుస్తోంది. కిరాణా మరియు బడ్డీకొట్ల ముసుగులో భారీగా మద్యం అమ్మకాలకు తెరలేపు తున్నారు. అధికారులు సరిగా స్పందించకపోవడంతో రహస్యంగా నిర్వహించిన బెల్ట్ షాపులు నేడు యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ గ్రామగ్రామాన పుట్టగొడుగుల్లా వెలుస్తున్న షాపులు కిరాణా మరియు బడ్డీకొట్ల ముసుగులో మందు బాటిళ్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇంత భారీ స్థాయిలో బెల్టు దుకాణాలు నిర్వహణ జరుగుతున్న కనీసం సంబంధిత అధికారులు దాడులు నిర్వహించిన సందర్భాలు కూడా లేవని పలువురు గిరిజనులు ఆరోపిస్తున్నారు. పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలో ప్రతి గ్రామంలోనూ బెల్ట్ షాపుల హవా నడుస్తోందని పుకార్లు వినిపిస్తున్నాయి. ఒక్కో షావు నుంచి మద్యం తీసాపై 10 రూపాయలు తీసుకుని డైరెక్ట్ షాపు నుండే ఎక్సైజ్ శాఖకు మామూళ్లు అంద జేస్తూన్నట్లు బెల్ట్ షాప్ నిర్వాహకులు బహిరంగంగానే అంటున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. మద్యం బాటిల్ పై బెల్ట్ షాపుల్లో ఆ 10 కలుపుకొని ఇంకొక 40 రూపాయలు వేసుకొని బెల్ట్ షాపుల్లో 50 రూపాయలు ఒక్కో మద్యం బాట్లపై ఎక్కువగా అమ్ముతూ అధికారులకు ఇవ్వాల్సిన మామూళ్లు కూడా తమ వద్ద గుంజుతున్నారని మందుబాబులు చెబుతున్నాట్లు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ఒకప్పుడు బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి, కేసులు పెట్టి, తహసీల్దార్ల ఎదుట హాజరుపరిచి బైండోవర్ కేసులు పెట్టేవారు. దాడులకు ముందే బెల్ట్ నిర్వహకులకు ముందస్తు సమాచారం ఇచ్చి, ఒకటి లేదా రెండు మద్యం సీసాలు పట్టుకుని, నామమాత్రపు అపరాధ రుసుం విధించి, వారికి కావాల్సింది తీసుకుని వెళ్లిపోయేవారు. ఇప్పుడు ఎక్సైజ్ అధికారులు మారారు. బెల్ట్ షాపులు లేకుంటే సారా మహమ్మారి విజృంబిస్తోందంటూ ఎక్సైజ్ అధికారులే బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. సారా బట్టిలపై మాత్రమే దాడులు చేస్తున్న ఈ ఎక్సైజ్ శాఖ అధికారులకు ఎంత బహిరంగంగా విక్రయిస్తున్న బెల్టు షాపులకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తు వదిలి బెల్ట్ షాపులు నిర్వహణ కట్టడి చేయకపోతే భారీ స్థాయిలో ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని గిరిజన మహిళలు డిమాండ్ చేస్తూ చెబుతున్నారు.





# కామరాజుపేట గ్రామం లో నేడు రైతన్న మీకోసం కార్యక్రమం గోకవరం ఎ ఓ రాజరాజేశ్వరి







**గోకవరం పెన్ పవర్ మార్చి 17:-** రైతన్న మీకోసం అనే కార్యక్రమం రైతులందరితో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కడప భరత్ కుమార్ గారి అధ్యక్షతన మండలంలోని కామరాజుపేటలో నేడు నిర్వహించడం జరుగుతుందని గోకవరం మండల వ్యవసాయ శాఖ అధికారిని రాజరాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా మండలంలోని గాదెలపాలెం తంటికొండ గ్రామాలలో సిరి కంపెనీ వరి విత్తనాలు సూపర్ 66 రకం దెబ్బతిన్న పొలాలను సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీకే కలవచర్ల శాస్త్రవేత్త నరసింహం పొలాలను సందర్శించి సదరు పొలాల నమూనాను సేకరించి మారిటేరు పరిశోధన స్థానమునకు పంపించి యున్నారని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్ రేపు కోరుకొండ నందు సిరి సూపర్ 66 వరి విత్తనాలు వేసిన గోకవరం సీతానగరం కోరుకొండ రైతులు మరియు విత్తనాలు అమ్మిన డీలర్ తో సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తారని ఆమె తెలిపారు. వచ్చే జూన్ జూలై ఆగస్టు నెలల్లో వర్షపాతం తక్కువగా ఉంటుంది కావున రైతులంతా ముందస్తు ఖరీఫ్ గా ఏప్రిల్ మే నెలలో కురిసే వర్షాలకు పిఎండిఎస్(ప్రీ మాన్సూన్ డ్రై క్రాప్స్) విత్తనాలు లేదా జీలుగా జనుము వంటి వాటిని సాగు చేయవలెనని దీనివలన భూసారం పెరుగుతుంది అని ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

# ఏసీబీ వలలో రాజువొమ్మంగి ఎస్ఐ

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్సై శివకుమార్

**గంగవరం/ రాజువొమ్మంగి, పెన్ పవర్, మార్చి 17:**వైసిపి నాయకుడి పై దాడి కేసులో పరారీలో ఉన్న నిందితుడికి స్టేషన్ బెయిల్ నలుగురు నిందితులపై రౌడీ షీట్ లేకుండా చేసేందుకు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రాజువొమ్మంగి ఎస్సై ఉదాంతం. మండలానికి చెందిన వైసిపి నాయకుడు దాట్ల వెంకటరాజు పై ఇటీవల నలుగురు యువకులు దాడి చేసి తీవ్ర గాయాలు పాలు చేశారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపారు ఒక నిందితుడు పరారీలో ఉండగా అతనిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు ఈ నేపథ్యంలో అతనికి స్టేషన్ బెయిల్ ఇచ్చే నిమిత్తం అలాగే రౌడీ షీట్ ఓపెన్ చేయకుండా ఉండేందుకు గాను ఎస్ ఐ శివకుమార్ గతంలో 25 వేల రూపాయలను తీసుకోవడం జరిగిందని తిరిగి మరో 15000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో నిందితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో రాజమహేంద్రవరం ఎసిబి డిఎస్పి డాక్టర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు మంగళవారం మండలంలోని కింద్ర జంక్షన్ వద్ద నిందితుల నుండి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించి విచారణ చేపట్టారు. ఈ దాడిలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు సతీష్ ,భాస్కర్ ,వాసు, కృష్ణ తదితరులు ఉన్నారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నేటి నుంచి దివ్యాంగులకి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

✱ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం,** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగశక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని బుధవారం ఉదయం 11.30 గంటలకు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులతో దివ్యాంగశక్తి పథకం పై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి, దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించనున్నారని వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లాలోని ఎనిమిది నియోజక వర్గాల్లో స్థానిక శాసన సభ్యులు సూచించిన ప్రదేశాల నుంచి బస్సులు ప్రారంభమై దివ్యాంగులతో ప్రయాణం చేస్తారన్నారు. ప్రతి నియోజకవర్గంలో 60 నుంచి 80 మంది దివ్యాంగులను గుర్తించి రెండు విడతలుగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బస్సు ప్రయాణం తరువాత దివ్యాంగులకు భోజన సదుపాయం కల్పించాలన్నారు. దివ్యాంగులతో స్థానిక శాసన సభ్యులు వారి నివాస ప్రాంతాల్లో సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొననున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో దివ్యాంగులతో సహపంక్తి భోజనం ఉందని జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా దివ్యాంగుల జాబితాలు సిద్ధం చేయాలని, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు, డీఆర్‌డిఏ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజా రవాణా అధికారి బస్సులను ఆయా ప్రాంతాల్లో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో వికలాంగుల సంక్షేమ శాఖ, ఆర్టీసీ, డీఆర్‌డిఏ, మెప్మా, మున్సిపల్, మండల అభివృద్ధి, పోలీసు, విద్యా, సమాచార శాఖల అధికారులు సమీక్షించారు.




# దేవీపట్నం మండలంలో ఆగని అక్రమ కలప రవాణా



✱ చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 17** :రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని దేవీపట్నం మండలంలో అటవీ సంపద యథేచ్ఛగా కొల్లగొట్టబడుతోందని సీపీఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ మట్ల వాణిశ్రీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ విలువైన కలపను అక్రమంగా తరలిస్తున్నారని, దీనిపై అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆమె విమర్శించారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన చట్టాలు మరియు 1/70 చట్టం అమలులో ఉన్నప్పటికీ వాటికి విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలోని అటవీ సంపదను అక్రమార్కులు దోచుకుంటున్నారని ఆమె తెలిపారు. రాత్రి వేళల్లో లారీలు, ట్రాక్టర్లు, బొలెరో వాహనాల ద్వారా కలపను తరలిస్తున్నప్పటికీ అటవీ శాఖ చెక్‌పోస్టులు స్పందించడం లేదని ఆమె ఆరోపించారు.పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల పేరుతో పాటు ఇతర సాకులతో అడవులను విపరీతంగా నరికివేయడం వల్ల భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉందని వాణిశ్రీ హెచ్చరించారు. గిరిజనుల హక్కులను కాపాడాల్సిన యంత్రాంగం అక్రమార్కులకు సహకరించడం సిగ్గుచేటని ఆమె అన్నారు.దేవీపట్నం మండలంలో జరుగుతున్న అక్రమ కలప రవాణాపై జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అటవీ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన స్థానిక అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అడవి నుంచి కలప బయటకు వెళ్లే మార్గాల్లో నిరంతర నిఘా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే గిరిజన ప్రజలను ఏకం చేసి భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని, అవసరమైతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని వాణిశ్రీ హెచ్చరించారు. అటవీ సంపద దోపిడీ పూర్తిగా అరికట్టే వరకు దశలవారీగా పోరాటం కొనసాగిస్తామని ఆమె తెలిపారు.

# వెలమలకోట గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 17:**పోలవరం జిల్లా రంపచోడవరం మండలం వెలమలకోట గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద మరియు లోతట్టు గ్రామాల్లో నివసించే ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీమతి నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోగులు బయట ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు డాక్టర్ శ్రీకాంత్, కందుల సాయి, కుంజం రామకృష్ణ దొర ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని మందులు పొందారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ప్రసాద్, బూత్ ఇన్‌చార్జ్ సొల్లాం వీరబాబు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 17;** పేదలు, కార్మికులు, రోజువారి కూలీలు, ప్రయాణికులకు తక్కువ ధరలతో పోషకాహార భోజనం అందించడమే అన్నా క్యాంటీన్ లక్ష్యమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు .మంగళవారం జీలుగుమిల్లిలో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించింది అని అన్నారు. దీని ద్వారా ప్రతిరోజు వందలాది మంది పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.

# రామ్మోహన్ రావు పేరు ఎత్తితే ఉపేక్షించం

**బలరామకృష్ణ భాష మార్చుకో దిగజారుడు మాటలొద్దు**



**సీతానగరం, పెన్ పవర్, మార్చి 17:**మొన్నటి రోజున స్థానికంగా ఉన్న రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే అయినా బత్తుల బలరామకృష్ణ మాట్లాడని మాటలు కొన్ని పదజాలాలు మాట్లాడారని ఇనగంటి వారి పేట గ్రామ సర్పంచ్ సత్యం రాంపండు ఎమ్మెల్యే బలరామకృష్ణ తీరుపై విరుచుకుపడ్డారు. సీతానగరం మండల కేంద్రమైన ఇనగంటి వారి పేట గ్రామంలో మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బలరామకృష్ణ గాలిలో నెగ్గిన ఎమ్మెల్యే అంటూ విమర్శించారు. భాష మార్చుకోవాలని హితవు పలికారు. అమ్మ అబ్బలు అంటూ ఏక వచనంతో చనిపోయినమాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు కుటుంబం గురించి దిగజారుడు ఆరోపణలు చేస్తే ఉపేక్షించ బోమని విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. అన్న మాటలు వెనక్కి తీసుకోవాలని రాజానగరం నియోజకవర్గాన్ని అక్రమాలకు అడ్డాగా మార్చిన ఘనత నీకే చెందుతుందని అన్నారు. జక్కంపూడి రాజా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారని జక్కంపూడి హయాంలో రూ. కోట్లాది నిధులు అభివృద్ధి జరిగింది. నీ రెండేళ్ల పాలనలో ఒక్క పని కూడ చేయలేని ఘనత మీకే దక్కుతుంది. 16 కిలోమీటర్ల సీతానగరం రోడ్డు జక్కంపూడి పూర్తి చేస్తే మిగిలిన కిలోమీటర్ రోడ్డ్ వేయలేక పోయారు. ఫ్లెక్సీల్లో బొమ్మలు కోసం పోటీపడడం మాని ప్రజల కష్టాలు పట్టించి కొండి అని హెచ్చరించారు. రామ్మోహన్ రావు జోలికి వెళితే ఎమ్మెల్యేగా ఉన్న మీ ప్రస్థానం ఎక్కడి నుంచి ప్రారంభమైందో అక్కడికే వెళతావని హెచ్చరించారు. అట్టడుగు స్థాయి నుంచి మంత్రి వర్కు ఎదిగిన రామ్మోహన్రావు కోస్తా లోనే ఒక బ్రాండ్ అంబాసిటర్ గా ఎదిగారన్నారు. మీ స్థాయి మరిచి కాపు జాతి గర్వించదగిన రామ్మోహన్ రావు పై విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. కనీసం కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఒకరికైనా ఇప్పించావా ఎన్నికల్లో నీ గెలుపు కోసం తిరిగిన వారికి ఏమైనా మేలు చేశామని ప్రశ్నించారు. రాజకీయ విమర్శలు మాని నియోజకవర్గ అభివృద్ధి పైన కాపు యువతకు చేయూతనివ్వడం పైన దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం మదన్మోహన్ బాబు, మునికొడలి మాజీ సర్పంచ్ కవల కృష్ణమూర్తి, ఈ సమావేశంలో వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో ఉగాది పురస్కార మహోత్సవం

**నేడు కవులు, కళాకారులకు ఎంపీ పురంధరేశ్వరి చే ఘన సన్మానం**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 17**
రాజమహేంద్రవరం లోక్ సభ నియోజక వర్గంలోని కవులు, పండితులు, కళాకారులను సముచిత రీతిలో గౌరవించేందుకు "శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార మహోత్సవం" గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం తెలిపారు.ఈ ఉగాది పురస్కార మహోత్సవం గురువారం ఉదయం 8.30 గంటలకు నగరంలోని జె.ఎన్.రోడ్ లో ఉన్న జె.కె. గార్డెన్స్, లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గానికి చెందిన ప్రతిభావంతులైన కవులు, పండితులు, కళాకారులను సన్మానించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. సాంస్కృతిక రంగ అభివృద్ధికి ఈ పురస్కారాలు ప్రోత్సాహకరంగా నిలుస్తాయని దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు.

సంబంధిత వర్గాలు, సాహితీ, సాంస్కృతికాభిమానులు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని దగ్గుబాటి పురందేశ్వరి కోరారు.

# కల్తీ పాలు కేసులో చికిత్స పొందుతూ కోలుకున్న వృద్ధుడు



**ఈ సంఘటనలో ఇప్పటికే 16 మంది మృతి**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 17:**కల్తీ పాలు ఘటనలో లాలాచెరువు , స్వరూప నగర్ చెందిన ఎన్. కొండబాబు (64 సం.లు) అనూరియా సమస్యతో కిమ్స్ హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతూ పూర్తిగా కోలుకున్నారు.
ఈ సంఘటనలో ఇప్పటికే 16 మంది మృతి చెందిన సంగతి విధితమే. కిమ్స్ ఆసుపత్రి వైద్యుల, వైద్య అధికారుల సూచనల మేరకు ఆయనను డిశ్చార్జ్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కె. వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వ్యక్తిగత పర్యవేక్షణలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి వర్గాలతో సమన్వయంతో మెరుగైన వైద్య సేవలు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య బృందానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కి కృతజ్ఞతలు తెలిపారు. వైద్య సేవలలో ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కిమ్స్ వైద్యులు సమర్థవంతంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు. కల్తీ పాలు ఘటనకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు వివిధ ఆస్పత్రిల్లో ఐదుగురికి వైద్య సేవలు అందిస్తున్నామని, రోగులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వైద్య సేవలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

# పరిశుభ్రం చేసిన ప్రాంతాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు



✱ కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 17:**పరిశుభ్రంగా మార్చిన ప్రాంతాల్లో మళ్లీ చెత్త వేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రాహుల్ మీనా హెచ్చరించారు. పారిశుధ్య పనుల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మంగళవారం నారాయణపురం పరిసర ప్రాంతంలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. పలుచోట్ల రోడ్ల వెంబడి చెత్త కుప్పలు ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ పారిశుధ్య కార్మికులు శ్రమిస్తున్నారని, వారి కృషిని వృథా చేసేలా ప్రవర్తించే వారిని ఉపేక్షించ బోమని స్పష్టం చేశారు. చాలా చోట్ల రోడ్ల వెంబడి కొబ్బరిబోండాలు, బిల్డింగ్ నిర్మాణ వ్యర్థాలు, చెత్త వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు కొనసాగితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర షాపుల యజమానులు తప్పనిసరిగా చెత్త బుట్టలు పెట్టుకోవాలని సూచించారు. నగరాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని , చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అందజేసి, స్వచ్ఛ రాజమహేంద్రవరం నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆయన వెంట ఎంహెచ్ఓ వినూత్న, పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

# ముస్లింల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 17:**రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బొమ్మూరు మసీదులో రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా పాల్గొని, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఉన్నంతలో పేదలకు సహాయం చేయాలని ఖురాన్ ద్వారా బోధించారని ఆ నియమాలను ప్రజలు పాటించాలని తెలిపారు. 2014 19 మధ్య షాదీ ఖానా నిర్మాణానికి నిధులు కేటాయిస్తే, గత ప్రభుత్వం రద్దు చేసిందని, త్వరలోనే షాది ఖానా నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూర్ బాషా విభాగం అధ్యక్షులు షేక్ సుభాన్, ఉమర్, కామిని భాస్కర్, ఎస్.కె అత్తావుల్లా, ఇర్ఫాన్, ధన్నావల్లి, పారు, గౌస్, రెహమాన్, పితాని రాజు, రాయుడు సునిల్, బాబి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి. జగదీశ్వరి.



**పోలవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 17.**ఏజెన్సీ గ్రామాలలో ఉన్న యువత క్రీడల్లో రాణిస్తూ తమ భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వాహకురాలు జగదీశ్వరి అన్నారు. టాలెంట్ హంట్ పర్ ట్రైబల్ ప్లేయర్స్ మీట్ రంపచోడవరం లోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో జరుగుతున్నాయి. రెండో రోజుకి చేరుకున్న ఈ పోటీలను జగదీశ్వరి మంగళవారం పరిశీలించారు. కొద్దిసేపు క్రీడాకారులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని సూచించారు. అనంతరం పోలవరం, రంపచోడవరం లలో పది ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించే ఇండోర్ స్టేడియానికి కేటాయించిన భూమిని పరిశీలించారు. ఆమె వెంట రాష్ట్ర స్పోర్ట్స్ అధికారి రమణ, అల్లూరి సీతారామరాజు జిల్లా డిఎస్డిఓ జగన్మోహన్, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు కోట్ల రూపాయలు విలువైన 5 ఎకరాల రాములోరి భూమికి శతగోపం

- చోద్యం చూస్తున్న దేవాలయ శాఖ అధికారులు.
- పట్టించుకోని ఆలయ కమిటీ.

**గోకవరం పెన్ పవర్ మార్చి 17:**–కాదేది దోపిడీకి అనర్హం అన్నట్టు రాములోరి మూడు కోట్ల రూపాయలు విలువైన దేవుడు భూమిపై పడ్డారు ఎంతో కాలంగా దేవాదాయశాఖ అధికారులకు కబ్జా దారులు తులమో ఫలమో ముట్ట చెబుతూ రామలయాన్ని పట్టించుకోకుండా దొరికిన కాడికి దోచుకుంటున్నారు.ఇది గోకవరం మండలం లోని గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో కోట్లాది రూపాయల విలువ చేసే 6 ఎకరాలు భూములు సర్వే నెంబర్ 17 లో ఖాతా నెంబర్ 528 లో ఎ 05c58 సెంట్లు,,,సర్వే నెంబర్ 66 లో ఖాతా నెంబర్ 528 లో ఎ 01c20 సెంట్లు భూమి రామాలయం కి ఉన్నప్పటికీ, అక్కడి దేవుడికి కనీసం ఆరాధన కూడా జరగడం లేదు. దేవాలయంలో కనీసం దీపాలు వెలిగించడానికి కూడా దేవదాయ శాఖ చర్యలు తీసుకోవడం లేదు. కోట్లాది రూపాయలు విలువ చేసే భూములు కొంతమంది దళారుల చేతుల్లో ఏళ్ల తరబడి ఉన్నప్పటికీ, దేవదాయ శాఖ అధికారులు నోరు మెదపకపోవడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తుంది. గోకవరం మండలంలోని, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో సుమారు 60 సంవత్సరాల చరిత్ర గల పురాతన రామాలయం గ్రామంలో ప్రధాన కూడలిలో నెలకొంది. నాటి రోజుల్లోనే భక్తుల సహకారంతో సుమారు 6 ఎకరాల భూమి ఆలయానికి సమకూరింది. కొంతమంది దళారుల కన్ను ఈ భూమిపై పడటంతో దేవదాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల రామాలయానికి ఈ భూమి నుండి ఎటువంటి ఆదాయం సమకూరడం లేదు. సదరు భూముల విలువ కాలక్రమంలో పెరగడంతో దళారులు ఈ భూములను సొంతం చేసుకోని, రికార్డులను తారుమారు చేయడానికి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారని, దేవుడు భూములకే రక్షణ లేకపోవడం పట్ల అటు దేవదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులపై రాములవారి భక్తులు, గుమ్మలదొడ్డి గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రాముల వారి భూములను పరిరక్షించాలని, ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యకు పరిష్కారం అమలు కాకపోతే వివిధ హిందూ సంఘాలను ఐక్యత చేసి, దేవాలయ భూముల పరిరక్షణకు పోరాటం చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. రామాలయానికి చెందిన భూమి ఆక్రమణపై దేవాదాయశాఖ అధికారులను ఫోన్ లైన్ ద్వారా వివరణ కోరెందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

# ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం

- రక్తదానం చేసిన డాక్టర్ పెంటగట్ల మణికుమార్.



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 17:**సమాజ సేవలో భాగంగా పవన్ కళ్యాణ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పెంటగట్ల మణికుమార్ రాజమండ్రిలోని ధన్వంతరి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ పెంటగట్ల మణికుమార్ మాట్లాడుతూ, ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రాజానగరం మండలం కొండగుంటూరు గ్రామానికి చెందిన మణికుమార్ ఇప్పటివరకు వేలాది మందికి రక్తం అందించి ప్రాణదాతగా నిలిచారని తెలిపారు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం అవసరం ఉందని తెలిసిన వెంటనే స్పందించి సహాయం చేయడం ఆయన ప్రత్యేకత అని స్థానికులు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు ఆరు వేల మందికి పైగా రోగులకు రక్తం అందించిన ఘనత ఆయనకు దక్కింది. థలసీమియా పిల్లలు, ఎయిడ్స్ బాధితులు, డయాలిసిస్ రోగులు, రోడ్డు ప్రమాదాల బాధితులు , శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతో అవసరం ఉంటుందని ఆయన అన్నారు. రక్తదానం ఒకరి ప్రాణాన్ని మాత్రమే కాదు, ఒక కుటుంబాన్ని కూడా కాపాడగలమని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, సమాజానికి సేవ చేయడమే కాకుండా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు

# గ్రామదేవత మాతృశ్రీ బాపనమ్మ తల్లిని దర్శించుకున్న ఆదివాసీ నాయకులు.



**దేవీపట్నం/ గోకవరం పెన్ పవర్ మార్చి 17** :––దేవీ పట్నం మండల పరిధిలోని దేవారం గ్రామంలో ఉన్న గ్రామదేవత మాతృశ్రీ బాపనమ్మ తల్లి పండుగ, పప్పు కొత్త పండుగ సందర్భంగా గ్రామ దేవత మాతృశ్రీ బాపనమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్.ముందుగా గ్రామంలోని ఆలయ పూజారి తెల్లం బాపన దొర ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ మాతృశ్రీ బాపనమ్మ తల్లిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారన్నారు. మాతృశ్రీ బాపనమ్మ తల్లిని దర్శించుకొని ప్రజలు ఘనంగా నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెల్లం కామన్న దొర, తెల్లం రామకృష్ణ దొర,తెల్లం నరేంద్ర దొర,తెల్లం మహేష్ దొర,మడకం మోహన్ రావు దొర,కారం రమేష్ దొర, కొమరం కుమార్ స్వామి దొర,కోసు శేఖర్ దొర,కోసు వెంకటేష్ దొర,పూసం వీరాంజనేయులు దొర,శారపు వీరబాబు దొర,ఎంపిటిసి సభ్యులు తుర్రం జగదీష్ దొర,కొమరం దుర్గాప్రసాద్ దొర మొదలైన వారు పాల్గొన్నారు.

# బుర్రిలంక గ్రామంలో మహిళా సామూహిక హత్యాచారం కేసులో ముద్దాయిలకు జీవిత ఖైదు




- తొలిసారిగా పోలీసు,న్యాయ వ్యవస్థ సమన్వయంతో శిక్ష పడేలా కృషి
- తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 17:**కడియం మండలం, బుర్రిలంక గ్రామంలో సంచలనం రేపిన మహిళ సామూహిక హత్యాచారం కేసులో ముద్దాయిలకు బి ఎన్ ఎస్ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత జిల్లాలో జీవిత ఖైదు విధించిన మొదటి కేసుగా నిలిచింది. ఈ కేసులో పోలీసు, న్యాయ వ్యవస్థ లు, త్వరితగతంగా శిక్షలు పడేలా సమన్వయంతో వ్యవహరించామని, దాంతో నేరస్తులకు, అసాంఘిక శక్తులకు భయం కలిగిస్తుందని జిల్లా ఎస్ .పి డి. నరసింహ కిషోర్ అన్నారు. 2024 లో మండలం, బుర్రెలంక గ్రామంలో జరిగిన రౌతు కస్తూరి అత్యాచారం, హత్య కేసులో ముద్దయిలకు జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించినట్లు తెలిపారు.

ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్ పి ఈ కేసు వివరాలను వెల్లడించారు. కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన రౌతు కస్తూరి అను వివాహిత 15.10.2024 వ తేదీన నర్సరీ పని నిమిత్తం బుర్రిలంక వంతెన దగ్గరలో గల పాఠం శెట్టి రాముడు నర్సరీ లోకి పనికి వెళ్ళిదన్నారు. సాయంత్రం 6:00 గంటలు దాటిన ఇంటికి రాకపోవడంతో ఆమె భర్త చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించక 16.10.2024 తేదీన కడియం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 314/24 సౌత్ జోన్ డి.ఎస్.పి .భవ్య కిషోర్ 70(1), 103(1), 238 రెడ్ విత్ 3(5) బి ఎన్ ఎస్ ప్రకారం మహిళా మిస్సింగ్ గా కేసు నమోదు చేసామన్నారు. 2024 లో అక్టోబర్ 15వ తేదీ తేదీన సాయంత్రం ముద్దాయిలు నలుగురు మద్యం సేవిస్తూ ఉన్నారన్నారు. నర్సరీ పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న రైతు కస్తూరి అనే వివాహితను కాళ్లు చేతులు పట్టుకుని నర్సరీ మొక్కల్లోకి తీసుకు వెళ్లి ఆమెను నలుగురు సామూహిక అత్యాచారం చేసి, తరువాత హత్య చేసి, ఆమెను పక్కనే కాలువలోకి విసిరేసినట్లు విచారణలో ముద్దాయిలు అంగీకరించారని ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తులో ఉండగా 17.10.2024 వ తేదీన కస్తూరి మృతదేహం చొప్పెల్ల లాకులు వద్ద ఉన్నట్లు గుర్తించి, మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ హాస్పటల్ కు తరలించి కేసును 194 బి ఎన్ ఎస్ ఎస్ హత్య కేసు గా నమోదు చేసి పోస్ట్ మార్టం జరిపించామన్నారు. ఈ కేసులో ముద్దాయిలను అదే నెల 30వ తేదీన అరెస్టు చేసి కేసును హత్య, సామూహిక అత్యాచారం కేసుగా మార్పు చేసి ముద్దాయిలను రిమాండ్ కు పంపించామని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పోలీసులు, న్యాయ వ్యవస్థ అధికారులు సమన్వయం గా వ్యవహరించి సాక్ష్యాలు, ఆధారాలు సమీకరించి ముద్దాయిలకు శిక్షలు పడేలా చేసామన్నారు. ముద్దాయిలు ఒకే గ్రామానికి చెందిన వారిని, కడియం మండలం, బుర్రిలంక గ్రామం ఎస్ టి కాలని, గ్రామానికి చెందిన దేవర యేసు (26), వెలుబుడి ప్రవీణ్,(21) లోకిన జయ ప్రసాద్(19), పొట్టిలంక గ్రామానికి చెందిన దాసరి సురేష్, (22) లకు జీవిత ఖైదు ను కోర్టు విధించిందన్నారు.

ఎనిమిదవ అదనపు కోర్ట్ జడ్జ్ ఈ కేసులో వాదోప వాదాల అనంతరం పై నలుగురికి 16.03.2026 తేదిన జీవిత ఖైదు విధించారన్నారు. ఈ కేసులో ముద్దాయిలకు జీవిత ఖైదు పడటం లో ముఖ్య పాత్ర వహించిన ఎ పి పి. కె రాధ కృష్ణ రాజు, దర్యాప్తు అధికారి సౌత్ జోన్ డి.ఎస్.పి ఎస్. భవ్య కిషోర్, ఎఫ్ ఐ ఆర్ నమోదు అధికారి బి నాగ దుర్గ ప్రసాద్, (ఎస్ ఐ కడియం పోలీస్ స్టేషన్), కోర్ట్ కానిస్టేబుల్ కె శ్రీనివాస్ ) దర్యాప్తు కు సహకరించి, సాక్ష్యులను కోర్ట్ కు హాజరు అయ్యేలా చూసిన ఏ.వెంకటేశ్వ రరావు(సి ఐ కడియం పి ఎస్) , దర్యాప్తు కు సహకరించిన హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, కానిస్టేబుల్ వాసు భీమారావు లను జిల్లా ఎస్పీ డి. నరసింహ కి.షో.ర్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు ఇస్తామని తెలిపారు.





# అభివృద్ధిలో పరుగులు తీస్తున్న గాదెలపాలెం పంచాయతీ.

నిరంతర శ్రామికుడిగా టీడీపీ యువనేత గళ్ళ రాము.





**గోకవరం పెన్ పవర్ మార్చి 17 :––** కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుండి ఆ పంచాయతీ పాలక వర్గం వైఎస్ఆర్సిపి లో ఉన్న అక్కడ నాయకులను ప్రజలను సమన్వయపరచుకుంటూ అభివృద్ధి బాట పట్టిస్తున్నారు జగ్గంపేట నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షులు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గల్లా రాము (రామచంద్రరావు) తెలుగుదేశం పార్టీ కోటమే ఏర్పడి అధికారం చేపట్టిన నాటి నుండి జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆశీర్వాదాలు గ్రాంట్ లు తీసుకువచ్చి గ్రామంలోని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఎక్కడికి అక్కడే సిమెంట్ రోడ్లు సిసి డ్రైన్లు వేయడమే కాకుండా అవసరమన్న ప్రతి చోట కలవట్లు కడుతూ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్న యువనేత గల్లా రాము పై గాజులపాలెం గ్రామంలో అభినందనలు వెల్లువ కురిపిస్తున్నారు గాదెలపాలెం గ్రామ ప్రజలు. పంచాయతీ నిధులతో సంబంధం లేకుండా ఎమ్మెల్యే మరియు ఉపాధి హామీ నిధులతో సుమారు మూడు కోట్ల రూపాయల వరకు తీసుకు వచ్చి గ్రామాన్ని సుందరీకరణగా చేయడంలో తన వంతు పాత్ర పోషించడం పట్ల ఇలాంటి అభివృద్ధి చూడలేదని ఆ గ్రామానికి చెందిన పలువురు మహిళలు అనడం అతిశయోక్తి కాదు, ఇలాంటి యువ నాయకుడు గ్రామానికి మరింత అభివృద్ధి చేయడానికి తను చేస్తున్న కృషి గుర్తించిన శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# పలు సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



**వై.రామవరం,పెన్ పవర్, మార్చి 17:** మండలంలో ఉన్న పలు సచివాలయాలను మంగళవారం విజిట్ చేయడం జరిగిందని ఎంపీడీఓ కే బాపన్న దొర తెలిపారు.

వై రామవరం మండల పరిధిలో ఉన్న చవిటి దిబ్బలు, పనసల పాలెం, వై రామవరం, యార్లగడ్డ సచివాలయాలను మంగళవారం విజిట్ చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. సచివాలయాల సిబ్బంది అందరికీ యు.ఎఫ్.ఎస్ సిటిజన్,ఈ కేవైసీ, అక్షర ఆంధ్ర రిజల్ట్ ఆన్లైన్ లో నమోదు పై సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు.

# జీడి పప్పు తయారీ ద్వారా ఆర్థిక అభివృద్ధి





**రంపచోడవరం శాసనసభ్యురాలు శిరీష దేవి**

**గంగవరం, పెన్ మార్చి 17:**గంగవరం మండలంలో నిర్వహిస్తున్న జీడిమామిడి పిక్కల యూనిట్‌ను పారదర్శకంగా నిర్వహించి లాభదాయకంగా మార్చాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి సూచించారు. మంగళవారం ఆమె మండలంలో పర్యటించి వెలుగు శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న జీడిమామిడి పిక్కల యూనిట్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఈ యూనిట్‌ల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ సరైన లెక్కలు లేవని పేర్కొన్నారు. ప్రస్తుతం యూనిట్‌ను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తూ ఆదర్శ ప్రాజెక్టుగా నిలబెట్టాలని అధికారులకు సూచించారు. జీడిమామిడి పిక్కల ప్యాకేజింగ్ నాణ్యతతో ఉండేలా చూడడంతో పాటు సరైన మార్కెటింగ్ ద్వారా నష్టాలు లేకుండా లాభాలు సాధించాలని తెలిపారు.అనంతరం గంగవరం మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే రాయితీల్లో ఎలాంటి కోతలు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పదో తరగతి పరీక్షలపై విద్యార్థులతో మాట్లాడి, ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.పాఠశాల వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి తన చిన్ననాటి విద్యార్థి దశను గుర్తుచేసుకున్నారు. పాఠశాల యాజమాన్యం విద్యాబోధనతో పాటు సౌకర్యాల కల్పనలోనూ ఆదర్శంగా నిలవాలని, ఉత్తీర్ణత శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు విభాగం నాయకుడు కనిగిరి రాంబాబు, సర్పంచ్ ముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, సారపు సత్యవేణి, ముర్రం నర్సన్న, కొమ్మన చిన్నారావు, ఎంపీటీసీ పండా ఆదినారాయణ, బొట్టా కృష్ణ, జనసేన నాయకుడు కుంజం సిద్దు, బీజేపీ నాయకులు వెంకటేశ్వర్లు, శివ, కుంజం వెంకటేష్ దొర, మాజీ జడ్పీటీసీ మద్దేటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో వై.లక్ష్మణరావు, డిప్యూటీ ఎంపీడీవో కే.నర్సింగరావు, ఏపీవో ప్రకాష్, సీడీపీఓ సి.హెచ్. ఆదిలక్ష్మి, ఏపీఎం బి.అప్పలకొండ తదితర అధికారులు హాజరయ్యారు.

# పరిశుభ్రత, ఆరోగ్యకర జీవనం ప్రాముఖ్యం





స్వచ్ఛ రథం ప్రారంభించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**గంగవరం, పెన్ పవర్ మార్చి 17 :**ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి గ్రామాల్లో పరిశుభ్రత అత్యంత ముఖ్యమని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. మంగళవారం గంగవరం మండల కేంద్రంలో ఎంపీడీఓ లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇళ్లలోని పనికిరాని చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా పంచాయితీ సిబ్బంది సేకరించే విధంగా స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇళ్లలోని పొడి చెత్తగా ఉన్న ఇనుము, ప్లాస్టిక్ వంటి పనికిరాని వస్తువులను స్వచ్ఛ రథంలో అందజేస్తే ప్రత్యామ్నాయంగా బియ్యం, నూనె, పప్పుదినుసులు, సబ్బులు వంటి నిత్యావసర వస్తువులు అందజేస్తారని చెప్పారు.ఈ విధానం వల్ల ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఉపయోగకరంగా వినియోగించే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. స్వచ్ఛ రథం వాహనం ప్రతి రోజు ఒక్కో ప్రాంతంలో తిరుగుతూ చెత్త సేకరణ చేస్తుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక స్వచ్ఛ రథం వాహనాన్ని మంజూరు చేస్తోందని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ప్రజల్లో అవగాహన పెంచి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టిసారించాలి

రైతన్నా మీకోసం వారోత్సవాల్లో ఎమ్మెల్యే శిరీషాదేవి

మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు మెరుగైన మరియు ప్రకృతి ఆధారిత వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి సూచించారు. గంగవరం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారి సావిత్రి, విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతన్నా మీకోసం వారోత్సవాలు" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని 40,358 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.24.56 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పథకాల నగదు జమ కాకపోతే తన దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.రైతులు తమ ప్రాంత వాతావరణానికి అనుకూలమైన లాభదాయక పంటలను సాగు చేయాలని, అంతర పంటల సాగుతో అధిక ఆదాయం పొందే విధానాలపై దృష్టి పెట్టాలని సూచించారు. సాగునీటి వినియోగం, వ్యవసాయ పరికరాలపై ప్రభుత్వం అందించే రాయితీలను రైతులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, రైతు విభాగం నాయకుడు కనిగిరి రాంబాబు, సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మతో పాటు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బూరుగుపూడి మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో 'జనసేన' ఏకగ్రీవ విజయం

- ఎమ్మెల్యే బలరామకృష్ణ ముఖ్య అనుచరుడు అడపా శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిరు సత్కారం



**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 17:**రాజనగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో జరిగిన మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం పక్షాన జనసేన పార్టీ ఘన విజయం సాధించింది. ఎన్నికల ఆఫీసర్ పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రక్రియలో సంఘం కార్యవర్గమంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ పెద్దలు వెల్లడించారు.

నూతన కార్యవర్గం వివరాలు:

సంఘం ప్రెసిడెంట్‌గా వేముదాసు సూర్యారావు ఎన్నికవ్వగా, కార్యవర్గ సభ్యులుగా మద్దా వీర్రాజు, జాల శ్రీను, చెరుకూరి చిమ్మి, మెల్లం వెంకటేశులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు జనసేన నాయకులు అడపా శ్రీనివాసు, తెలుగుదేశం పార్టీ నాయకులు గండి విజయకుమార్, కట్టా వీర సూరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి , పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ఈ నూతన కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కూటమి పార్టీల కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూరల్ నియోజకవర్గంలో తాగునీటికి రూ. 197 కోట్లు మంజూరు

- మీడియా సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 17 :**రూరల్ నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం రూ 197 కోట్లు మంజూరు చేసిందని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పారు. రూరల్ నుంచే ఇంటింటికి ఉచిత కుళాయి కనెక్షన్లు మొదలు కానున్నయని, గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఆగిపోయిన జల జీవన మిషన్ చంద్ర బాబు కృషి వల్ల మళ్ళీ మంజూరు అయ్యాయని బుచ్చయ్య చౌదరి అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రూరల్ లో , రాజనగరంలో పైప్ లైన్ల కోసం రూ. 12కోట్లు చొప్పున వెచ్చిస్తారని తెలిపారు. గోదావరి చెంతనే ఉన్నప్పటికీ ధవళేశ్వరం, తొర్రేడు, కాతేరు, కొంతమూరు, తదితర ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉందన్నారు. ఈ ప్రాంతంలో నీటి ఎద్దడి సమస్య ను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి నిధులు మంజూరు చేసారని గోరంట్ల తెలిపారు. పుష్కరాలు వస్తున్నందున కొవ్వూరు ను కలపాలని కోరడంతో కొవ్వూరు, చాగల్నాడుకి రూ 95 కోట్లు మంజూరు చేసారని ఆయన తెలిపారు. మొత్తం రూ291కోట్ల రూపాయలకు పైగా వెచ్చించి ప్రాజెక్ట్ పనులు అవుతాయని తెలిపారు. రూరల్ నియోజక వర్గంలో 392మందికి రూ 4 కోట్లకు పైగా సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా వందమందికి రావాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చూసి పారిశ్రామిక వేత్తలు వస్తున్నారన్నారు. ఇంటింటికి సోలార్ పెట్టుకుంటే విద్యుత్ భారం తగ్గుతుందని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేస్తుకోవాలని ఎమ్మెల్యే గోరంట్ల కోరారు. రానున్న గోదావరి పుష్కరాలకు ఆర్ అండ్ బి , ఇరిగేషన్ పనులు , ఘాట్ ల విస్తరణ, రోడ్ల అభివృద్ధి జరుగుతుం దన్నారు. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యా లయం అభివృద్ధికి రూ.20 కోట్లు మంజూరయ్యాయన్నారు. కాటన్ దొర ఇల్లు, మ్యూజియం ఆధునికరిస్తామన్నా రు. గతంలో ఇక్కడ కలెక్టర్ గ పనిచేసిన మాధవి లత పై విచారణ జరపాల్సిన అవసరం ఉందని గోరంట్ల అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కబ్జాలు, అవభూముల అవకతవకలు తేల్చా లన్నారు. ఏలూరు ఎంపీ పై పార్టీ క్రమశిక్షణ చర్య తీసుకుని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించారన్నారు. డ్రగ్, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దటమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. రూరల్ నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడి నివారణకు నిధులు మంజూరు చేసినందుకు సీఎం నారా చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే గోరంట్ల, మహిళలు పాలాభిషేకం చేసారు. ఈ సమావేశం లో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య ప్రసాద్, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాన్ని సత్యనారాయణ, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ యమన నారాయణ గౌడ్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు పండూరి అప్పారావు, దాలిపర్తి వేమన, , మద్దా మణి, దండమూడి , రొంపిచర్ల అంటోని, చలమూరి సత్యనారాయణ, ఆళ్ల ఆనందరావు, , దుద్దుపూడి రామకృష్ణ, నిమ్మలపూడి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ ను పదవి నుంచి తొలగించాలని వైసిపి శ్రేణులు నిరసన



- శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై పోలీస్ జులుం అన్యాయం
- డాక్టర్ గూడూరి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మార్చి 17:**తిరుమల పవిత్రతను కాపాడాలని, శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై పోలీసుల జులుం తగదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక మోరంపూడి జంక్షన్ లో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, కల్తీల కూటమి ప్రభుత్వంలో అన్యాయాలు పెరిగిపోయాయని, తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లితే ప్రజలు సహించరని ఆందోళన వ్యక్తం చేశారు. తిరుమల పవిత్రతను కాపాడాలని, బిఆర్ నాయుడును ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ మోరంపూడి జంక్షన్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంమంత్రి తానేటి వనిత రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎంపీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జీలు తలారి వెంకట్రావు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, జి శ్రీనివాస నాయుడు హాజరై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గోపాలపురం, అనపర్తి ,రాజమండ్రి రూరల్, రాజమండ్రి అర్బన్ నిడదవోలు, కొవ్వూరు నియోజక వర్గాల నుంచి ముఖ్య నాయకులు హాజరయ్యారు. బి ఆర్ నాయుడు ను పదవి నుంచి తొలగించాలని, తిరుమల పవిత్రతలను కాపాడాలని నినాదాలు చేసారు. అసాంఘిక శక్తులను పోలీసులు కాపాడుతున్నారని, ప్రశ్నించిన వారిపై పోలీసు జులుం చేస్తున్నారన్నారు. తొలుత స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షురాలు మేడపాటి షర్మిలారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు తోట రామకృష్ణ, నక్క రాజబాబు, గిరజాల బాబు, గొందేశీ శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్త లక్ష్మి, ముద్దాల అను, బొప్పన సుబ్బారావు, చీర రాజు, శ్రీరామచంద్రమూర్తి, బురిడి త్రిమూర్తులు, మార్త నాగేశ్వరరావు, దాసి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు


## గ్యాస్ బుక్ చెయ్యబోతుంటే రిజెక్టు అవ్వుతుంది మా గోడు ఎవరికి చెప్పిన పట్టించుకోరా....

ఇండియన్ గ్యాస్ కొరకు లబో దిబోమంటున్నా కస్టమర్స్.



**గోకవరం పెన్ పవర్ మార్చి 17:--** వంట గ్యాస్ బుక్ చెయ్యబోతుంటే రిజెక్టు అవ్వుతుంది మా గోడు ఎవరికి చెప్పిన పట్టించుకోరా అసలు అధికారులు ఉన్నారా అంటూ గోగ్గోలు పెడుతున్నారు గోకవరం మండలం ఇండియన్ గ్యాస్ కస్టమర్స్. దీనికి సంబంధించిన కామరాజుపేట, కొత్తపల్లి, గోకవరం తదితర గ్రామాలలో ఉన్న కస్టమర్స్,గత కొంతకాలంగా యుద్ధ నేపథ్యంలో గ్యాస్ కృత్రిమ కొరత కొంతమంది వ్యక్తులు సృష్టిస్తున్నారని వాస్తవానికి గ్యాస్ కొరత ఎక్కడ లేదని ప్రభుత్వాధికారులు ఒకపక్క ప్రకటిస్తున్న గ్యాస్ సిలిండర్ కావాలని చేస్తే రిజెక్ట్ అవుతుందని ఒకవేళ రిజెక్ట్ అవ్వకపోతే మీకు ఆల్రెడీ బుక్ అయిపోయింది తీసేసుకున్నారు అంటూ మెసేజ్లు వస్తున్నాయని గత రెండు మూడు నెలలుగా మేము గ్యాస్ తీసుకోక పోయినా మాకు అలా మెసేజ్ రావడం ఏంటి అని గోగ్గోలు పెడుతున్నారు ఇండియన్ గ్యాస్ కస్టమర్స్. తక్షణం ఉన్నతాధికారులు కల్పించుకుని ఇండియన్ గ్యాస్ సక్రమంగా నిర్ణీత సమయంలో అందేలా చూడాలని అంతేకాకుండా మేము గ్యాస్ తీసుకోక పోయిన మా గ్యాస్ బుక్ అయిపోయినట్టు చూపిస్తున్నారు దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుని మా హక్కుగా మాకు అందాల్సిన గ్యాస్ మాకు అందించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. కొత్తపల్లి కామారావుపేట గ్రామ ఇండియన్ గ్యాస్ కస్టమర్స్, తాత్కాలిక కొరతను దృష్టిలో పెట్టుకుని రాజమండ్రిలో ఉన్న రోహిణి తేజ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత ప్రశాంతిని ఫోన్ లైన్ లో వివరణ కోరగా ఎవరు ఎప్పుడు గ్యాస్ బుక్ చేసుకున్నది అంతా కూడా సిస్టమేటిక్గా ఉంటుందని ఎక్కడా ఎలాంటి అవకతవకలు కానీ కృత్రిమ కొరతలు కానీ సృష్టించడం లేదని బ్లాక్ మార్కెట్ అనేది కూడా ఎక్కడా జరగదని నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని తెలుపుతూ ఐ వి ఆర్ ఎస్ సాంకేతిక కారణాలతో ఇబ్బంది అవుతుందని అయినా సరే రాత్రి పగలు సిబ్బంది పనిచేస్తున్నారని ఎలాంటి చిన్న చిన్న లోపాలున్న తక్షణం సరి చేయడం జరుగు తుందని కస్టమర్లు గమనించి మీ హక్కుగా వస్తున్న గ్యాస్ ని మీరు పొందాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకురాలు ప్రశాంతి ప్రజలకు తెలిపారు.

## ఉగాది పర్వదినం సందర్భంగా గోవిందగిరిలో ప్రత్యేక కార్యక్రమాలు



**రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 17:**ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మార్చి 19వ తేదీ గురువారం గోవిందగిరిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు పార్థ మణికంఠ , అధికారులు రూప్ సాయి దిలీప్ ప్రసాద్ తెలిపారు.ఆ రోజు ఉదయం 8 గంటలకు ఆలయంలో పంచాంగ శ్రవణం, ఉగాది ఆస్థానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం స్వామివారి వాహన సేవను తిరుమాఢ వీధిలో భక్తుల మధ్య ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ అధికారులు కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వడ్డి రఘురామ్



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 17:**రంజాన్ మాసం పురస్కరించుకుని తాడేపల్లిగూడెం పట్టణంలోని పెద్దమసీదులో నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు ఇఫ్తార్ విందు అందచేశారు. ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ వేడుకల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలసి నమాజ్ చేసారు. అనంతరం వారితో కలసి ఇఫ్తార్ విందు చేసారు. ఈ సందర్బంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ నెల రోజులపాటు ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో, నియమనిష్ఠలతో జరుపుకుంటారని అన్నారు. మతసామరస్యాన్ని ఐక్యతను పెంపొదించి పరమావధిగా సాగే పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీకగా అభివర్ణించారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ రఫీ, నౌషద్ మోహిద్దీన్, షేక్ సుభానీ, కొప్పుల వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, వైసీపీ నాయకులూ గుండుబోగుల నాగు, గుండుమోగుల బలుసులు, మాకరాజు సతీష్, మానుకొండ వెంకటేశ్వరరావు, కాకర్ల శ్రీనివాస్, రాజా త్రినాధ్, నీలం నాగభూషణం, వీర్ల గోవింద్, కలిశెట్టి తాతారావు, అశోక్, కిరణ్ రెడ్డి, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలోఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 17** పెంటపాడు మండలం కాగులంపాడు గ్రామం, మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మంగళవారం, శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతోసంభాషించారు. భోజనాల్లో నాణ్యత,పరిశుభ్రత, పాఠశాలలో మౌలిక సౌకర్యాలు, విద్యాబోధన, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య వంతులు,విద్యావంతులైన భావి పౌరులను అందించడమే మధ్యాహ్న భోజన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించటానికి ఉపాధ్యాయులు,సిబ్బంది కృషి చేయాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంపన నరసింహారాజు, అంగన్వాడి సూపర్వైజర్ చెరుకూరి భవాని పుల్లా బాబి, చెరుకూరి చంద్రశేఖర్, అమెరికా రాజు, రాయిప రెడ్డి మారుతి, చాపల రమేష్, మద్దాల మణికుమార్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## లక్కవరం జంక్షన్ వద్ద 89 గోవుల అక్రమ రవాణా

ముగ్గురు అరెస్ట్





**చింతూరు, పెన్ పవర్ మార్చి 17:** చింతూరు మండలం లక్కవరం జంక్షన్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో గోవుల అక్రమ రవాణా వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఉదయం 07:00 గంటలకు అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టిన పోలీసులు, టి.ఎస్,12,యూ,ఈ,1343 నంబరు గల టాటా సరుకు వాహనాన్ని ఆపి పరిశీలించారు. తనిఖీల సమయంలో వాహనంలో 89 గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వాహనంలోని ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, వాహనం మరియు గోవులను స్వాధీనం చేసుకున్నారు. వాహన యజమాని పరారీలో ఉన్నట్లు తెలిపారు. స్వాధీనం చేసిన గోవులను గోవుల, జంతు సంరక్షణ సంఘానికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మోతుగూడెం ఉపనిరీక్షకుడు అబ్దుల్ నాసిర్ హుస్సేన్ తెలిపారు.

## శ్రీరంగపట్నంలో నూకాలమ్మ వారి 6వ వార్షికోత్సవ మహోత్సవం..

✷ ముఖ్యఅతిథిగా రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు..





**కోరుకొండ,పెన్ పవర్,మార్చి 17:** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు, భక్తుల కోలాహలం మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి
ముఖ్య అతిథిగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం జరిగిన అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని, భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతల జాతరలు మన సనాతన ధర్మానికి, సంస్కృతికి ప్రతిబింబాలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రామసేన సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ నగదు రైతులఖాతాల్లో జమచేయండి.




**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి.17 :** పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న వ్యవ సాయరైతుల బాధితులకు అన్నదాత సుఖీభవ నగదు వేయకపోవడం చాలా బాదాకరం అంటూ చిన్న మట్టపల్లి పంచాయితీ సర్పంచ్,పిట్టారామారావు,ఎస్టీ సెల్ అధ్య క్షులు కోటం జయరాజు,ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కూటమిగా ఏర్పడి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైదని,విమర్శించారు.వ్యవసాయ రైతులకు పీఎం కిసాన్,నగదు మాత్రమే పడుతున్నాయ ని,అన్నదాత సుఖీభవ నగదు కూడా పడితే బాగుంటు దని,ఆశాభావం వ్యక్తంచేశారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని,కోరారు.ఈ కార్యక్రమంలోపంచాయితీ సర్పంచ్,పిట్టారామారావు,ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటం జయరాజు,రైతు విభాగం అధ్యక్షులు గూటాల ముత్యాల రావు,పిసా కమిటీ సభ్యులు సోడిరామారావు,పిట్టా టింకు కర్ణాకర్ పాయంసత్యనారాయణ,రైతు సోదరులు వడనపు ఆశీజరావు,ఉయకలక్ష్మరావు,కోటిపల్లి దుర్గారావు,సోడి రాముడు,కోటశీ సురేసు,ముత్యాల వెంకన్న కుంజా రాజులు కన్నయ్య తదితరులు పాల్గొ న్నారు.

## అల్లిగూడెంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహణ






**సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో**

**చింతూరు, పెన్ పవర్, మార్చి 17:** అల్లిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో బుధవారం సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ రితీష్ ఠాగూర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో గ్రామీణ గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఫినాయిల్, వాషింగ్ పొడి, కొవ్వొత్తులు, అగరవత్తులు తయారీపై విశాఖపట్నానికి చెందిన నిపుణుడు శంకర్ మహిళలకు ప్రాక్టికల్‌గా నేర్పించారు. ఈ నైపుణ్యాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగవచ్చని నిర్వాహకులు తెలిపారు. అదనంగా, కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన మహిళలకు అవసరమైన తయారీ సామాగ్రిని కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్, నాజిల్, వైద్యాధికారి రామకృష్ణ వేణు.బి, అసిస్టెంట్ కమాండెంట్, స్థానిక సర్పంచ్ పాయం చంద్రయ్య, ఎంపీటీసీ సున్నం నాగరాజు, గ్రామ పెద్దలు, వార్డ్ సభ్యులు వెట్టి శంకర్, కుంజా రఘు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మంగళవారం అడ్డతీగల హాస్పిటల్ ని సందర్శించిన కాయకల్ప టీం.





**అడ్డతీగల ,పెన్ పవర్,మార్చి17:** మంగళవారం అడ్డతీగల హాస్పిటల్ ను కాయాకాల్ప టీం సందర్శించారు.హాస్పిటల్ ఉన్న శానిటేషన్ విధానం, పరిసరాల పారిశుధ్య పరిశుభ్రత గురించి,రోగులకు అందిస్తున్న సేవలు గురించి,హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ నుఅడిగితెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత,వార్డుల నిర్వహణ రోగులకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా టీం ప్రతి విషయంను పరిశీలించి, ప్రతి వార్డ్ తిరిగి, ఇక్కడ జరుగుతున్న సేవల పట్ల సంతృప్తి వక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సింగంపల్లి. అరుణకుమారి,స్టేట్ పి.పి.ఎం కోఆర్డినేటర్ సబితా సుధా లలిత,డిస్టిక్ క్వాలిటీ ఆషురెన్స్ కన్సల్టెన్సీ డాక్టర్స్ మహేష్ రెడ్డి, హర్ష, అనూష, రేష్మ, మస్తాన్ వలి, హాస్పిటల్ స్టాఫ్, శానిటేషన్ సిబ్బంది , ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## 'వజ్ర ప్రహార్'పై విద్యార్థులకు అవగాహన కల్పించిన అడ్డతీగల పోలీస్....



**అడ్డతీగల,పెన్ పవర్,మార్చి 17:** పోలవరం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'వజ్ర ప్రహార్' ఆపరేషన్‌లో భాగంగా మంగళవారం అడ్డతీగల పోలీసులు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఇందులో భాగంగా అడ్డతీగల సీఐ బి. నరసింహమూర్తి మరియు ఎస్ఐ బి. వినోద్ తమ సిబ్బందితో కలిసి స్థానిక ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న నేరాలు మరియు చట్టాల పట్ల అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సీఐ నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండటం అత్యవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడడం లేదా రవాణా చేసే వారిపై ఎన్. డి. పి. ఎస్ చట్టం కింద కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై వినోద్ మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులతో ఆన్‌లైన్‌లో సంభాషణలు జరపవద్దని మరియు వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని సూచించారు. స్మార్ట్‌ఫోన్‌లను కేవలం చదువుకు సంబంధించిన విషయాల కోసం మాత్రమే పరిమితం చేయాలని కోరారు.

రహదారి భద్రత అంశంపై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఎస్సై వినోద్ స్పష్టం చేశారు. క్రమశిక్షణతో కూడిన జీవనం ద్వారానే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ అవగాహన సదస్సులో సుమారు 150 మంది విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు మంచి సందేశాన్ని అందించిన పోలీస్ వారికి ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## రవితేజ పార్టీవదేహాన్ని సందర్శించిన మాజీ మంత్రి వనిత.



**గోపాలపురం, పెన్ పవర్,ఫిబ్రవరి, 17.**గోపాలపురం పెద్దగూడెం కు చెందిన పిల్లి రవితేజ (22) బ్రెయిన్ స్ట్రోక్ తో ఆస్పత్రిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తానేటి వనిత స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లారు. రవితేజ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే నల్లజర్ల గ్రామానికి చెందిన రాయుడు శ్రీనివాస్ రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వైద్యం పొందుతున్న శ్రీనివాసులు సైతం మాజీ మంత్రి వనిత పరామర్శించారు. తొందరలోనే కోరుకుంటారని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా శ్రీరామమూర్తి, కూసం రామ్మోహన్ రెడ్డి, సాలి వేణు, గెల్లా శ్రీను, కాకులపాటి శ్రీను తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోల్లెద్దు పాలెం గ్రామంలో రైతన్న మీకోసం..




✷ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..
✷ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 17:**కోరుకొండ మండలం బొల్లెదుపాలెం గ్రామంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. మంగళవారం ఉదయం బుల్లెద్దుపాలెం గ్రామ రైతులతో కలిసి రైతన్న మీకోసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు.గత రెండు దఫాలుగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎక్కడా ఆటంకం లేకుండా పూర్తి చేశామని, విక్రయించిన 24 గంటల్లోపు రైతులకు నేరుగా నగదు జమ చేశామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ప్రతి రైతు ఖాతాలో 20,000 జమ చేయడం జరిగిందని, ఇది రైతులకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు.సాగునీరు, యంత్ర పరికరాలు, విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులపై ప్రభుత్వం భారీగా సబ్సిడీలు అందిస్తోందని వివరించారు. అలాగే, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు మరియు సోలార్ బోర్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ఏడాది పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు ₹17,500 చొప్పున ఇన్పుట్ సబ్సిడీని నేరుగా అందించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, కొరత ఉందనే పుకార్లను నమ్మవద్దని కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్,కట్ట వెంకట్, కడిమ్ భార్గవ్, పులగం వీరబాబు, కట్ట పిలిప్, మంగం సూర్యప్రకాష్, గోకేటి పోసిబాబు,టీడీపీ నాయకులు తెలుగు రైతు అధ్యక్షులు పుప్పాల వెంకటరత్నం, బుర్ర రత్నజీ, గోకేటి సుబ్బారావు మరియు వ్యవసాయ శాఖ అధికారులు, కార్యకర్తలు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# టీమిండియా టీ20 కెప్టెన్సీ రేసులో శ్రేయస్ అయ్యర్!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు వరుసగా రెండోసారి టీ20 ప్రపంచకప్ గెలిచి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ విజయంతో టీమిండియాకి ఐసీసీ ట్రోఫీ అందించిన కెప్టెన్ల జాబితాలో సూర్యకుమార్ యాదవ్ చేరాడు. ఈ టోర్నమెంట్ తర్వాత అతడు కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకుంటాడని, ఆటకు వీడ్కోలు పలికే ఛాన్స్ ఉందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. న్యూజిలాండ్ పై ఫైనల్లో గెలిచిన తర్వాత ఒలింపిక్స్-2028లో ఆడటమే తన లక్ష్యమని ఇప్పటికే సూర్య క్లియర్ గా చెప్పేశాడు. కెప్టెన్సీ వ్యవహారంపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ఇండియన్ టీమ్ టీ20 కెప్టెన్ గా ఎవరూ ఊహించని పేరును ప్రతిపాదించాడు. జట్టులో చోటే లేని ప్లేయర్ కి జట్టు టీమ్ పగ్గాలు ఇవ్వాలని చెప్పడం గమనార్హం. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో కోల్‌కతా నైట్‌రైడర్స్ కి టైటిల్ అందించిన కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్ నిలిచాడు. గతేడాది పంజాబ్ కింగ్స్ కి వెళ్లిన ఈ ముంబై బ్యాటర్.. ఆ జట్టును ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. సారథిగా, బ్యాటర్ గా రాణించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. అయినప్పటికీ శ్రేయస్ ని సెలక్టర్లు పెద్దగా పట్టించుకోలేదు.. అతడు ఫామ్ లో ఉన్నప్పటికీ.. టీమ్ లో మాత్రం చోటు ఇవ్వలేకపోతున్నామని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ తేల్చి చెప్పారు. ఆసియా టీ20 కప్-టోర్నీకి జట్టుని ప్రకటించిన సందర్భంగా ఈ కామెంట్స్ చేశారు. ఇక టీ20 వరల్డ్ కప్ - 2026 జట్టులోనూ అయ్యర్ కి స్థానం లభించలేదు.

దేశీయ లీగ్స్, ఐపీఎల్లో సత్తా చాటిన శ్రేయస్ అయ్యర్ ని బీసీసీఐ సెలక్షన్ కమిటీ పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఇలాంటి సమయంలో ఆకాశ్ చోప్రా మాత్రం అయ్యర్ భారత జట్టు టీ20 కెప్టెన్ ఎందుకు కాకూడదంటూ చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఐపీఎల్-2026లో పంజాబ్ కింగ్స్ సారథిగా, బ్యాటర్ గా రాణిస్తే అతడికి మరో ఛాన్స్ దక్కుతుందని అన్నారు. శ్రేయస్ టీ20 వరల్డ్ కప్ స్క్వాడ్ లో ఉంటాడని నేను అనుకున్నాను.. మిడిలార్డర్ లో ఒకవేళ చోటు ఖాళీ అయితే కచ్చితంగా అది అతడికే దక్కేది అన్నారు. కాబట్టి త్వరలోనే శ్రేయస్ అయ్యర్ భారత టీ20 జట్టులోకి వచ్చే ఛాన్స్ కనిపిస్తుందన్నారు. ఇక కెప్టెన్సీ విషయానికొస్తే.. ఇండియన్ టీమ్ తదుపరి కెప్టెన్ గా శ్రేయస్ ఎందుకు ఉండకూడదు? అందుకు అవకాశం ఉందని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు.

# ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ కి గుడ్ న్యూస్.. టికెట్ల అమ్మకం షెడ్యూల్ రిలీజ్




**హైదరాబాద్ పెన్ పవర్:** మార్చి 28 నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 మొదటి దశలో సొంతగడ్డపై జరిగే మ్యాచ్‌ల టిక్కెట్ల అమ్మకాల షెడ్యూల్‌ను ముంబై ఇండియన్స్ (మార్చి 17న) విడుదల చేసింది. బీసీసీఐ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ముంబై ఇండియన్స్ తొలి దశలో మొత్తం నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది. మార్చి 29న ముంబైలోని వాంఖడే స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ తో హోమ్ మ్యాచ్‌తో తమ జర్నీని స్టార్ట్ చేయనుంది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ పై ఇతర వేదికల్లో మ్యాచ్‌లను ఆడనుంది. ఆ తర్వాత మళ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగే కీలక మ్యాచ్ ని వాంఖడే స్టేడియంలో ఆడనుంది. ఈ మ్యాచులకి సంబంధించిన టికెట్లు పూర్తిగా ఆన్‌లైన్‌లో దీశీశీనివీమాష్ట్రశీష వెబ్‌సైట్, యాప్ ద్వారా ఎం-టికెట్ల రూపంలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈసారి టికెట్ల విక్రయాన్ని నాలుగు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశలో గూగుల్ పే ఉపయోగించే వినియోగదారులకు మార్చి 19 మధ్యాహ్నం 12 గంటల నుంచి మార్చి 21 మధ్యాహ్నం 12 గంటల వరకు టికెట్లు బుక్ చేసుకునే ఛాన్స్ కల్పించారు. రెండో దశలో ఎంఐ గోల్డ్, సిల్వర్, జూనియర్ మెంబర్లకు మార్చి 21 మధ్యాహ్నం 3 గంటల నుంచి మార్చి 22 మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రకటించారు.

మూడో దశలో ఎంఐ బ్లూ మెంబర్లు, ముందుగా రిజిస్టర్ చేసుకున్న దీశీశీనివీమాష్ట్రశీష యూజర్లకు మార్చి 22వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి మార్చి 23 సాయంత్రం 5 గంటల వరకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. చివరి దశలో సాధారణ ప్రజలకు మార్చి 23వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి టికెట్ విక్రయం ప్రారంభమవుతుంది. మెంబర్‌షిప్ ద్వారా ముందస్తు బుకింగ్ సదుపాయం పొందాలంటే, మార్చి 19వ తేదీ రాత్రి 11:59 లోపు మెంబర్‌షిప్ తీసుకోవాలని ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ స్పష్టం చేసింది. అభిమానులకు ప్రాధాన్యత కల్పించేందుకు ఈ విధంగా దశలవారీగా టికెట్లు విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఇక ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ జట్టు ఇప్పటికే ప్రాక్టీస్ క్యాంప్‌ను స్టార్ట్ చేసింది.

# రాహుల్ ద్రవిడ్ డ్యాన్స్ సూపర్.. నన్ను పార్టీకి పిలవకపోయినా వెళ్లాను..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు భారత మాజీ ఫాస్ట్ బౌలర్ శ్రీశాంత్ తన క్రికెట్ కెరీర్‌లో జరిగిన ఆసక్తికర సంఘటనలను షేర్ చేసుకున్నాడు. ముఖ్యంగా టీమిండియా చేసుకునే పార్టీల గురించి చెప్పిన విషయాలు ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. శ్రీశాంత్ మాట్లాడుతూ.. తమ కాలంలో మ్యాచ్‌లు గెలిచిన తర్వాత ప్లేయర్స్ ఎక్కువగా నైట్ పార్టీల్లో పాల్గొనేవారని చెప్పాడు. సీనియర్ ఆటగాళ్లు మాత్రం త్వరగా నిద్రపోవడాన్ని ఇష్టపడేవారని గుర్తు చేశాడు. సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ లాంటి వారు త్వరగా నిద్రపోతారు.. కానీ సౌరభ్ గంగూలీ మాత్రం ఎక్కువగా తన గదిలోనే ఉండేవాడు.. భారీ విజయాలు సాధించినప్పుడు మాత్రం అందరం కలిసి సెలబ్రేట్ చేసుకునేవాళ్లమని శ్రీశాంత్ చెప్పుకొచ్చాడు. పాకిస్థాన్‌లోనే పాక్ పై సిరీస్ గెలిచిన సందర్భాన్ని మాజీ క్రికెటర్ శ్రీశాంత్ గుర్తు చేసుకుంటూ.. ఆ సిరీస్ నా ఫస్ట్ విదేశీ టూర్.. ఆ రోజు మాత్రం అందరం కలిసి రాత్రి పొద్దుపోయే వరకు ఎంజాయ్ చేశాం.. ఈ సందర్భంగా రాహుల్ ద్రవిడ్ గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. రాహుల్ భాయ్ చాలా బాగా డాన్స్ చేస్తాడు.. ఇది చాలా మందికి తెలియదన్నాడు. మైదానంలో కూల్‌గా, క్రమశిక్షణతో కనిపించే ద్రవిడ్‌కు ఈ టాలెంట్ ఉందని చెప్పడంతో ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. అంతేకాదు, 2008 ఐపీఎల్ ఫైనల్ తర్వాత జరిగిన పార్టీకి నన్ను ఆహ్వానించలేదు, అయినప్పటికీ నేను వెళ్లినట్ల శ్రీశాంత్ గుర్తు చేసుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య ఫైనల్ మ్యాచ్ తర్వాత పార్టీ జరిగింది.. ఆ పార్టీకి నాకు ఆహ్వానం లేకపోయినా 'పర్పుల్ క్యాప్' కోసం వెళ్లాను.. షేన్ వార్న్ లాంటి లెజెండ్స్ అక్కడ ఉండడంతో నేను కూడా పార్టీలో పాల్గొన్నట్లు తెలిపాడు. ఆ సీజన్‌లో శ్రీశాంత్ 19 వికెట్లు తీసుకోగా, పాకిస్థాన్ బౌలర్ సోహైల్ తన్వీర్ 22 వికెట్లతో పర్పుల్ క్యాప్ దక్కించుకున్నాడు. 2008లో రాజస్థాన్ రాయల్స్ జట్టు షేన్ వార్న్ నాయకత్వంలో టైటిల్ గెలుచుకుంది.

# శంకర్ మళ్లీ లైఫ్ రిస్క్ ప్రాజెక్ట్ చేస్తున్నాడా?



నభా నటేష్ ఎప్పుడూ మీ కలల్లోనే ఉంటుంది



ఇండస్ట్రీలో ఎవరి లైఫ్ ఎలాంటి టర్న్ తీసుకుంటుందో ఎలాంటి మలుపులు, కుదుపులకు లోనవుతుందో చెప్పడం కష్టం. ఇప్పుడు అలాంటి ఇబ్బందికర పరిస్థితుల్నే ఎదుర్కొంటున్నారు స్టార్ డైరెక్టర్ శంకర్. తనదైన మార్కు భారీ బడ్జెట్ సినిమాలతో కోలీవుడ్, టాలీవుడ్‌లలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మంచి పాపులారిటీని సొంతం చేసుకుని ఇండియన్ టాప్ డైరెక్టర్లలో ఒకరిగా ఎదిగిన ఆయన ఇప్పుడు మాత్రం చాలా గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. -రోబో- వరకు సాఫీగానే సాగిన శంకర్ ప్రయాణం చియాన్ విక్రమ్‌తో చేసిన -ఐ- నుంచి దారి తప్పుతూ కుదుపులకు గురవుతోంది.

భారీ అంచనాల మధ్య చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచి శంకర్‌కు షాక్ ఇచ్చింది. ఈ మూవీ ఇచ్చిన షాక్‌కి ఆస్కార్ ఫిల్మ్ వి.రవిచంద్రన్ మరో సినిమా చేయలేకపోయారు. కమల్‌తో కలిసి సహ భాగస్వామిగా -విశ్వరూపం- రెండు భాగాలని నిర్మించినా సోలో ప్రొడ్యూసర్‌గా మాత్రం ప్రొడక్షన్ ఆపేసి షాక్ ఇచ్చారు. ఇక ఈ మూవీ తరువాత లైకా ప్రొడక్షన్‌తో కలిసి చేసిన -2.ఓ- ఫరవాలేదు అనిపించినా ఆశించిన లాభాల్ని మాత్రం తెచ్చి పెట్టలేకపోయింది. ఇదే సంస్థలో కలిసి శంకర్ చేసిన -ఇండియన్ 2- వివాదం ఇప్పటికీ శంకర్‌ని వెంటాడుతూనే ఉంది. ఈ సినిమా షూటింగ్ సమయంలో క్రేన్ యాక్సిడెంట్ జరగడం, అందులో డైరెక్షన్ టీమ్‌కు సంబంధించి నలుగురు వ్యక్తులు మృతి చెందడంతో శంకర్‌కు, లైకాకు మధ్య వివాదం ముదిరి సినిమా ఆగిపోయే దాకా వచ్చింది. -విక్రమ్- సక్సెస్ తరువాత ఉదయనిధి స్టాలిన్‌ని ఒప్పించిన కమల్ లైకా, శంకర్‌ల మధ్య సయోధ్య కుదిర్చి -ఇండియన్ 2-ని పూర్తి చేసి రిలీజ్ చేయించాడు. ఫలితం డిజాస్టర్. ఇదే డిజాస్టర్ అనిపించుకుంటే దీనికి సీక్వెల్ గా -ఇండియన్ 3-ని కూడా అప్పటికే మొదలు పెట్టి మధ్యలో ఆపేశారు. ఇప్పుడు దీన్ని

పూర్తి చేసి ఓటీటీకి ఇవ్వడం శంకర్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. దీనిపై లైకా వర్గాలు ఇప్పటికీ శంకర్‌పై గుర్రుగానే ఉన్నారు. దీన్ని పూర్తి చేయకుండా శంకర్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ -వేల్పరి-ని పట్టాలెక్కించాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. అది అంత ఈజీ కాదని తెలుస్తోంది. -ఇండియన్ 3-ని పూర్తి చేయకుండా శంకర్ -వేల్పరి-ని స్టార్ట్ చేస్తే లీగల్ గా ప్రొసీడ్ అవుతామని లైకా వర్గాలు బాహాటంగానే హెచ్చరిస్తున్నాయి. ఈ వివాదాం సద్దుమనగాలంటే శంకర్ -ఇండియన్ 3-ని పూర్తి చేయాల్సిందే. దాన్ని పూర్తి చేసి -వేల్పరి-ని మొదలు పెట్టాలంటే ప్రొడ్యూసర్ ఎవరన్నది ఇప్పుడు శంకర్‌కు ప్రధాన సమస్యగా మారింది. అంతే కాకుండా ఈ ప్రాజెక్ట్‌కు కమిట్ అయ్యే హీరోలు రెండేళ్లు డేట్స్ ఇవ్వాల్సిందే. అలా డేట్స్ ఇచ్చే పరిస్థితిలో ఏ హీరో కనిపించడం లేదు. శంకర్ కాబట్టి ధనుష్ డేట్స్ ఇచ్చే అవకాశం ఉందని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ధనుష్ ఇప్పటికే వరుస ప్రాజెక్ట్‌లని ప్రకటించాడు. ఇళయరాజా బయోపిక్‌తో పాటు అబ్దుల్ కలాం బయోపిక్ కూడా లైన్‌లో ఉంది. అంతే కాకుండా తన 55వ ప్రాజెక్ట్‌ని ఇటీవలే మొదలు పెట్టాడు. అది పూర్తి చేయాలి. -వేల్పరి- ఛారిత్రక నేపథ్యంలో సాగు పీరియాడిక్ మూవీ దీనికి భారీ సెట్స్ తో పాటు భారీ బడ్జెట్ చాలా అవసరం. శంకర్ ప్రస్తుత రికార్డ్‌ని బట్టి ఇంత వరకు ఏ ప్రొడ్యూసర్ కూడా ముందుకు రాలేదు. దీంతో శంకర్ -వేల్పరి- అంటూ మరో తలనొప్పిని నెత్తికి ఎత్తుకుంటున్నాడని కోలీవుడ్‌లో కామెంట్‌లు వినిపిస్తున్నాయి.



జాన్వీ కపూర్ ఆరాధన కంటే తక్కువ కాదు

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965